రైల్వే సమస్యలపై పార్లమెంట్‌లో ప్రస్తావించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య






# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd



ఆదర్శ పాఠశాలలో 'సే నో టు డ్రగ్స్' అవగాహన సదస్సు






Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 348 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- గురువారం 12 డిసెంబర్ 2024


## రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సాయం

- యూపీఎస్సీ మెయిన్స్ లో 20 మంది ఉత్తీర్ణత
- మెయిన్స్‌లో ఉత్తీర్ణులకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు



**హైదరాబాద్,డిసెంబర్ 11(పీసీడబ్ల్యూ న్యూస్):** యూ పీఎస్సీ సివిల్స్ మెయిన్స్-2024 పరీక్ష ఫలితాల్లో తెలంగాణ అభ్యర్థులు సత్తా చాటారు. ఈ ఏడాది మొదటిసారిగా రాష్ట్రం నుంచి సివిల్స్ మెయిన్స్ పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించింది. సివిల్స్‌కు ప్రిపేర్ అవుతున్న పేద కుటుంబీకులకు అండగా నిలిచేందుకు రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం అమలు చేసింది. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో 135 మందికి రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అంది ంచింది. ఈ ఏడాది ఆగస్ట్ 26న ముఖ్యమంత్రి సివిల్స్ అభ్యర్థులకు చెక్కులు పంపిణీ

వివరాలు 2లో

## వరకట్న వేధింపుల కేసుల్లో జాగ్రత్తలు పాటించాలి

- కోర్టులను సూచించిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ,డిసెంబర్ 11(పీసీడబ్ల్యూ న్యూస్):** వరకట్న వేధింపుల కేసుల్లో కోర్టులు అప్రమత్తంగా ఉండాలని సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా చూడాలని చెప్పింది. భర్త తరపు వారిని ఇరికించే ధోరణులు కనిపిస్తున్న నేపథ్యంలో చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా.. అమాయక కుటుంబ సభ్యులు అనవసర ఇబ్బందులు పడకుండా జాగ్రత్తపడాలని చెప్పింది. ఫ్యామిలీ వివాదాల కారణంగా తలెత్తే క్రిమన్ కేసుల్లో నిర్దిష్ట ఆరోపణలు లేకుండా కుటుంబ సభ్యుల పేర్లను ప్రస్తావించడాన్ని ప్రారంభంలోనే అడ్డుకోవాలని జస్టిస్ బీవీ నాగరత్న, ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. భార్యాభర్తల మధ్య విభేదాల కారణంగా గృహ సంబంధిత వివాదాలు తలెత్తిన సమయంలో భర్త కుటుంబ సభ్యులందరినీ ఇరికించే ప్రయత్నం తరచుగా జరుగుతుందనేది అందరికీ తెలిసిన విషయమేనని.. న్యాయపరంగా ఇది రుజువైందని ధర్మాసనం పేర్కొంది. ఇలాంటి పరిస్థితిలో చట్టాన్ని దుర్వినియోగం చేయడం ద్వారా అమాయకులు ఎవరూ చిక్కుకోండా కోర్టులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పింది. భర్తతో పాటు ఆయన అతడి తల్లిదండ్రులు, ఇతర కుటుంబ సభ్యులపై భార్య దాఖలు చేసిన ఓ వరకట్న వేధింపుల కేసును కొట్టివేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. అయితే, ఆ ఆదేశాలను సుప్రీంకోర్టు కొట్టివేసింది.

## కాంగ్రెస్ సర్కార్ వల్ల అన్నదాతల అరిగోస

- ఆడబిడ్డల నుంచి ప్రతివర్గం అరిగోస పడుతోంది
- చేతగానీ ముఖ్యమంత్రిని తెలంగాణపై రుద్దారు
- ప్రగతి పథంలో పరుగులు పెట్టిన రాష్ట్రం అధోగతిపాలు
- మీ తీరు చూసి రాష్ట్ర ప్రజలు నిత్యం రగిలిపోతున్నారు
- సీఎం ఢిల్లీకి పంపించే మూటలపై మీకున్న శ్రద్ధ..
- ప్రజలకు మీరిచ్చిన మాటలపై శ్రద్ధ లేదా?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు
- రాహుల్ గాంధీకి కేటీఆర్ బహిరంగ లేఖ





**హైదరాబాద్,డిసెంబర్ 11(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాన ప్రభుత్వంపై మండిపడుతూ.. రాహుల్ గాంధీకి బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెటిఆర్ లేఖ రాశారు. తెలంగాణ బతుకు ఛిద్రం అవుతుంటే ప్రేక్షక పాత్ర వహిస్తారా? అంటూ లేఖలో ప్రశ్నించారు. నమ్మి అధికారమిస్తే తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీస్తారా?.. పదేళ్లలో మేం పేదల బతుకులు మార్చాం తప్ప.. పేర్లు మార్చలేదని అన్నారు. బిఆర్ఎస్ తలచుకుంటే రాజీవ్ పేర్లు, ఇందిరా విగ్రహాలు ఉండేవా? అని.. నీచ సంస్కృతికి సీఎం రేవంత్ రెడ్డి ఫుల్‌స్టాప్ పెట్టకపోతే జరగబోయేది అదే అంటూ లేఖలో కేటీఆర్ పేర్కొన్నారు. కాగా, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత తెలంగాణ తల్లి విగ్రహాన్ని సర్కార్ అధికారికంగా ప్రకటించలేదని.. అయినా, గ్రామాల్లో తల్లి లాగా తెలంగాణ తల్లి ఉండాలని.. అలానే విగ్రహాన్ని రూపొందించామని సిఎం రేవంత్ రెడ్డి చెప్పిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని సిఎం ఆవిష్కరించారు. అయితే, తెలంగాణ తల్లి తలపై విగ్రహం, చేతిలో బతుకమ్మ తీసేశారని.. ఆ విగ్రహం కాంగ్రెస్ తల్లిలాగా ఉందని బిఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారు. మేం మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ విగ్రహాన్ని తీసేస్తామని హెచ్చరిస్తున్నారు.


ప్రజా విశ్వాసాలతో చెలగాటం సరికాదు:ఎంపి ఈటల





## కాజీపేట స్టేషన్‌ను అభివృద్ధి చేస్తాం : మంత్రి అశ్వినీ వైష్ణవ్

**న్యూఢిల్లీ,డిసెంబర్ 11(పీసీడబ్ల్యూ న్యూస్):** కాజీపేట రైల్వే స్టేషన్‌ను అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద అభివృద్ధి చేస్తున్నట్లు రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. లోక్‌సభలో బుధవారం ఓ ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఆయన ఈ విషయాన్ని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70 రైల్వే స్టేషన్లను ఆధునీకరి స్తున్నామన్నారు. దాంట్లో కాజీపేట రైల్వే స్టేషన్ కూడా ఉన్నట్లు చెప్పారు. తెలంగాణకు రైల్వే నిధుల కేటాయింపు పెంచినట్లు మంత్రి చెప్పారు. ఆ రాష్ట్రానికి రికార్డు స్థాయిలో 5336 కోట్లు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. యూపీఏ పాలన సమయంలో ఉమ్మడి రాష్ట్రానికి కూడా ఆ స్థాయిలో నిధులు రాలేదన్నారు. గతంలో తెలంగాణ, ఆంధ్రకు కలిపి కేవలం 866 కోట్లు ఇచ్చినట్లు ఆయన చెప్పారు. కేవలం నిధుల కోసమే విభజన సృష్టించడం సరికాదు అని మంత్రి తెలి



పారు. కాజీపేట రైల్వే స్టేషన్‌ను డివిజన్‌గా డెవలప్ చేస్తున్నారా అని వరంగల్ ఎంపీ కడియం కావ్య ప్రశ్న వేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద రైల్వే రీడెవలప్మెంట్ ప్రాజెక్టును మోదీ సర్కారు చేపట్టినట్లు మంత్రి వెల్లడించారు. దేశవ్యాప్తంగా 1300 స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నామని, చెన్నైలోని ఎగ్మోర్ రైల్వే స్టేషన్‌ను కూడా అమృత్ భారత్ స్కీమ్ కింద డెవలప్ చేస్తున్నట్లు చెప్పారు.

## ఈవీఎంలపై ఇండియా కూటమి ఆరోపణలు..

- సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయం
- శరద్ పవార్‌తో అరవింద్ కేజ్రీవాల్ భేటీ



**న్యూఢిల్లీ,11(పీసీడబ్ల్యూ న్యూస్):** ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్య ఓటమి నేపథ్యంలో ఈవీఎం మెషిన్లపై ఇండియా కూటమి నేతల ఆరోపణలు మరింత తీవ్రమయ్యాయి. అవకతవకలు, అనుమా నాలపై సుప్రీంను ఆశ్రయించాలని కూట మి నిర్ణయించింది. మహారాష్ట్ర రాజకీయ దిగ్గ జం శరద్ పవార్, ఢిల్లీ మాజీ సీఎం, ఆప్ అది నేత అరవింద్ కేజ్రీవాల్ మధ్య మంగళవారం జరిగిన భేటీలో ఈ మేరకు నిర్ణయం తీసు కున్నారు. మహారాష్ట్రలోని హడప్సర్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయిన ఎన్సీపీ-శరద్ పవార్ నేత ప్రశాంత్ జగ్తాప్ ఈ నిర్ణయా న్ని వెల్లడించారు. మహారాష్ట్ర ఎన్నికల్లో మహా వికాస్ అఘాడికి అనూహ్య పరాభవం ఎదురైం ది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండడంతో ఈసారి ముందస్తు ప్రణాళిక అవసరమని భావిస్తున్నట్టు కూటమి వర్గాలు చెబుతున్నాయి. గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పార్టీ గెలిచింది. అయితే, ఈసారి ఏకపక్ష విజయం సాధ్యం కాకపోవచ్చనే విశ్లేషణలు ఉన్నాయి. ఆప్ నేతలపై అవినీతి ఆరోపణలు ఉండడంతో ఈసారి విపక్ష బీజేపీ మెరుగైన ఫలితాలు సాధించవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవు తున్నాయి. అయితే, ఈవీఎం యంత్రాలను సుప్రీం గట్టిగా సమర్థిస్తోంది. సమర్ధవంతంగానే పనిచేస్తున్నాయని చెబుతోంది. తమరు ఓడిపో తేనే సందేహాలా?, గెలిచినప్పుడు ట్యాంపరింగ్ జరగలేదా?

వివరాలు 2లో



## హైకోర్టులో మోహన్‌బాబుకు ఊరట..

**హైదరాబాద్,డిసెంబర్ 11(పీసీడబ్ల్యూ న్యూస్):**టాలీవుడ్ సీనియర్ నటుడు మంచు మోహన్ బాబుకు రాష్ట్ర హైకోర్టులో ఊరట లభించింది. మంగళవారం సాయంత్రం జల్ పల్లిలోని నివాసం వద్ద కవరేజ్ కోసం వచ్చిన ఓ జర్నలిస్ట్ పై దాడి చేయడంతో మోహన్ బాబుకు రాచకొండ సీపీ నోటీసులు ఇచ్చారు. బుధవారం ఉదయం 10.30గంటలకు విచారణ హాజరుకావాలని ఆదేశించారు. దీంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు.రాచకొండ పోలీసుల నోటీసులపై స్టే ఇవ్వాలని మోహన్‌బాబు కోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ వేశారు. దీంతో ఆయన పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ బి.విజయ్‌సేన్ రెడ్డి.. పోలీసులు ఇచ్చిన నోటీసులపై స్టే విధించింది. ఈ నెల 24 వరకు పోలీసుల ముందు హాజరుకు మినహాయింపు ఇస్తూ హైకోర్టు తీర్పు చెప్పింది. తదిపరి విచారణను అప్పటివరకు వాయిదా వేసింది.

## కేటీఆర్ ఆశల పల్లకిలో ఉన్నారు

- అధికారం వస్తుందని పగటి కలలు కంటున్నారు
- బీఆర్ఎస్ మానసికస్థితి ఏమిటో తెలుస్తోంది
- తెలంగాణ తల్లి విషయంలో కావాలని రాజకీయం
- కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు విమర్శలు



**హైదరాబాద్,డిసెంబర్ 11(పీసీడబ్ల్యూ న్యూస్):** ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేల శిక్షణా తరగతులకు వెళ్లవద్దని కేటీఆర్ తన పార్టీ ఎమ్మెల్యేలకు పిలుపునిచ్చారని, దీంతో బీఆర్ఎస్ మానసిక స్థితి ఏమిటో తెలుస్తోందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలకు ప్రభుత్వం శిక్షణా తరగతులను నిర్వహిస్తోంది. ఈ క్రమంలో శ్రీధర్ బాబు ఓ టీవీ ఛానల్‌తో మాట్లాడుతూ... ప్రతిపక్షం ప్రతి దానిని రాజకీయం చేయాలని చూస్తోందన్నారు. కేటీఆర్ ఆశల పల్లకిలో ఉన్నారని, అందుకే నాలుగేళ్లలో అధికారం వస్తుందని పగటి కలలు కంటున్నారని విమర్శించారు. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ విగ్రహాలను ఎవరూ తొలగించలేరన్నారు. ఎమ్మెల్యేల శిక్షణా

వివరాలు 2లో

PCW తెలుగు దినపత్రిక
గురువారం 12 డిసెంబర్ 2024

# ఈవీఎంలపై ఇండియా కూటమి ఆరోపణలు..

(మొదటి పేజీ తరువాయి)

అని విపక్ష పార్టీలను ఇటీవలి విచారణ సందర్భంగా సుప్రీంకోర్ట్ న్యాయమూర్తులు మందలించారు. మరి ఇండియా కూటమి పిటిషన్లు దాఖలైతే సుప్రీం ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి.

# నా తండ్రి మాటే నాకు వేదవాక్కు : మంచు విష్ణు



**హైదరాబాద్,డిసెంబర్ 11(పీసీడబ్ల్యూ న్యూస్):** తన తండ్రి మోహన్ బాబు చెప్పినందుకే.. ఇంట్లోకి వచ్చిన వారందరినీ బయటికి గెంటేశానని, ఆయన చెప్పిందే తనకు వేదవాక్కు అని నటుడు, మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు మంచు విష్ణు అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తన తండ్రి అనుమతి లేకుండా ఎవరూ ఇంట్లోకి వెళ్లకూడదని చెప్పారు. మీడియాతో మాట్లాడాలని తన తండ్రి నమస్కరిస్తూ వచ్చే సమయలో అంతా తోసుకుంటూ రావడం వల్ల.. ఒక తండ్రిగా ఆయన రియాక్ట్ అయ్యారని పేర్కొన్నారు.

# కేటీఆర్ ఆశల పల్లకిలో ఉన్నారు

(మొదటి పేజీ తరువాయి)

తరగతులకు రావొద్దని కేటీఆర్ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందా? అని ఎద్దేవా చేశారు. తెలంగాణ తల్లి విషయంలో కావాలని రాజకీయం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

# రేపట్నుంచే సచివాలయంలో 'ఫేషియల్ రికగ్నైజేషన్ అటెండెన్స్' అమలు



**హైదరాబాద్,డిసెంబర్ 11(పీసీడబ్ల్యూ న్యూస్):** 12వ తేదీ నుంచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఫేషియల్ రికగ్నైజేషన్ అటెండెన్స్ విధానాన్ని అమలు చేయనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. సచివాలయంలో పని చేసే అన్ని శాఖల అధికారులు, సిబ్బందికి ఈ అటెండెన్స్ వర్తించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఔట్ సోర్సింగ్, సచివాలయం హెడ్ నుంచి వేతనాలు పొందే ప్రతి ఉద్యోగికి వర్తించనున్నట్లు పేర్కొన్నారు.

# ప్రజా విశ్వాసాలతో చెలగాటం సరికాదు:ఎంపి ఈటల



**హైదరాబాద్,డిసెంబర్ 11(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రజల విశ్వాసాలతో చెలగాట మాడం సరికాదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కొంతమంది దుర్మార్గులు హిందూ ధర్మానికి వ్యతిరేకంగా, హిందూ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తూ సికింద్రాబాద్ కుమ్మరి గూడ ముత్యాలమ్మ ఆలయం మీద దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితులను ఈ ప్రాంత ప్రజలు పట్టుకుని పోలీసులుకు అప్పగిస్తే రోజులు గడిచినా ఇక్కడి ప్రజల మనోభావాలను పట్టించుకోకుండా ప్రభుత్వం నిమ్మకునీరెత్తనట్లుగా వ్యవహరించిందని ఆరోపిం చారు. బుధవారం కుమ్మరిగూడలోని శ్రీ ముత్యాలమ్మ తల్లి విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమంలో ఈటల రాజేందర్ పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ అహంకారపూరితంగా ప్రజల మనోభావాలకు విరుద్ధమైన చర్యలు చేస్తే తప్పకుండా ఈ ప్రభుత్వం కూడా కాలగర్భంలో కలిసిపోతుందని హెచ్చరించారు. అపవిత్రమైన ఆలయప్రాంతంలో శుద్ధి చేసేందుకు ఈ ప్రాంతవాసులు అనేక రోజులుగా దీక్షలు పూజలు నిర్వహిస్తుంటే వాటిని నిలువరించే ప్రయత్నం చేశారని ఈటల మండిపడ్డారు. దానికి కూడా ప్రభుత్వం దిగిరాకపోతే ర్యాలీ చెపట్టారని ఆ ర్యాలీ మీద అకారణంగా దుర్మార్గంగా పోలీసులు రక్తాన్ని కళ్ల చూశారని ఆరోపించారు. అనేక మందిపై కేసులు పెట్టి, జైల్లో పెట్టారని, చివరికి ప్రభుత్వం దిగివచ్చి ఈ ఆలయాన్ని మళ్లీ పునః ప్రతిష్ట చేస్తామని చెప్పకతప్పలేదన్నారు.

# రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సాయం

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సాయం అందుకున్న అభ్యర్థుల్లో 20 మంది యూపీఎస్సీ సివిల్స్ మెయిన్స్? ఫలితాల్లో విజేతలుగా నిలిచారు. వరంగల్ అర్బన్ జిల్లాకు చెందిన ఈ. సాయి శివాని, రాహుల్ శంకేషి, పోతరాజు హరి ప్రసాద్, విక్రమ్ బేతి, ఖమ్మం జిల్లాకు చెందిన నల్లమల సాయికుమార్ , బానోతు నాగ రాజా నాయక్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన కడారి శ్రీవాణి, గాదె శ్వేత, రాపర్తి ప్రీతి, మెదక్ జిల్లాకు చెందిన కుమ్మరి శ్రవణ్ కుమార్, రంగారెడ్డి జిల్లాకు చెందిన మొహమ్మద్ అశ్ఫాక్, తొగరు సూర్యతేజ, మహబూబాబాద్ జిల్లాకు చెందిన బెస్త ప్రియాంజలి, సిద్ధిపేటకు చెందిన నరిగె స్వామి, నాగర్‌కర్నూలుకు చెందిన గోకమల్ల ఆంజనేయులు, ఆదిలాబాద్‌కు చెందిన ఆర్. ప్రమోద్ కుమార్, వికారాబాద్‌కు చెందిన బి. ప్రహ్లాద్, జగిత్యాలకు చెందిన బురుగుపెల్లి నీరజ్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన జస్వంత్ కుమార్, అసిఫాబాద్-కుమ్రంభీం జిల్లాకు చెందిన రామ్టెంకి సుధాకర్ సివిల్స్ మెయిన్స్? క్వాలిఫై అయిన జాబితాలో ఉన్నారు. తెలంగాణ నుంచి మెయిన్స్ ఫలితాల్లో విజయం సాధించి ఇంటర్వ్యూకు ఎంపికైన అభ్యర్థులందరికీ సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం కింద ప్రభుత్వం లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన వారిలో 20 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూకు ఎంపిక కావడం పట్ల సీఎం అభినందనలు తెలిపారు. తెలంగాణ నుంచి ఎక్కువ మంది సివిల్స్ సాధించేలా తదుపరి దశల్లోనూ అభ్యర్థులు రాణించాలని సీఎం ఆకాంక్షించారు. మెయిన్స్‌లో ఉత్తీర్ణులై ఇంటర్వ్యూకు అర్హత సాధించిన వారికి మరో రూ.లక్ష అందిస్తామని సీఎం గతంలో హామీ ఇచ్చారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ) సివిల్ సర్వీసెస్ మెయిన్స్ ఎగ్జామ్ 2024 ఫలితాలను మంగళవారం విడుదల చేసింది. అభ్యర్థులు తమ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ లో చూసుకోవచ్చు. మెయిన్ సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఇప్పుడు ఇంటర్వ్యూ రౌండ్ కు హాజరు కావాల్సి ఉంటుంది. ఇంటర్వ్యూ షెడ్యూల్ ను త్వరలోనే వెబ్‌సైట్‌లో విడుదల చేయనున్నారు. అభ్యర్థులు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రధాన కార్యాలయం, ధోల్పూర్ హౌస్, షాజహాన్ రోడ్, న్యూఢిల్లీ-110069లో ఇంటర్వ్యూకు హాజరు కావాల్సి ఉంటుంది.

# గ్రూప్ 2 పరీక్షలకు టీజీపీఎస్సీ సర్వం సిద్ధం

- ఈనెల 15, 16న జరగనున్న పరీక్షలు
- హాల్‌టికెట్ల జారీలో ప్రత్యేక చర్యలు
- జిల్లాల వారీగా హెల్ప్ లైన్ నంబర్ల కేటాయింపు

**హైదరాబాద్,డిసెంబర్11(పీసీడబ్ల్యూ న్యూస్):** గ్రూప్- 2 పరీక్షలకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాట్లు సిద్ధం చేసింది. డిసెంబర్ 15, 16 తేదీల్లో జరిగే ఈ పరీక్షల కోసం సెంటర్ల వద్ద పకడ్బందీ చర్యలను చేపట్టనుంది. మరోవైపు ఇప్పటికే హాల్ టికెట్లను కూడా అందుబాటులోకి తీసుకొచ్చింది. అయితే హాల్‌టికెట్ల డౌన్‌లోడ్ ప్రక్రియలో ఎదురయ్యే ఇబ్బందులను పరిష్కరించేందుకు టీజీపీఎస్సీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. అభ్యర్థుల ఇబ్బందులను నివృత్తి చేసేందుకు జిల్లాల వారీగా హెల్ప్ లైన్ నంబర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ మేరకు ఫోన్ నెంబర్లతో కూడిన జాబితాను వెబ్ సైట్ లో విడుదల చేసింది. ఈనెల 15, 16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షలను నిర్వహించనున్నారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 1368 కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇక హాల్?టికెట్లు డౌన్?లోడ్? సమయంలో ఏవైనా సాంకేతిక ఇబ్బందులు వస్తే 040-23542185 లేదా 040-23542187 నంబర్లకు సంప్రదించవచ్చు. ఈ-మెయిల్ సందేహాలు పంపవచ్చని టీజీపీఎస్సీ పేర్కొంది. గ్రూప్-2 ఎగ్జామ్ లో భాగంగా%%. మొత్తం 4 పేపర్లు ఉంటాయి. టీజీపీఎస్సీ నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం... పేపర్-1 డిసెంబరు 15వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 ఉంటుంది.ఇక డిసెంబరు 16వ తేదీన పేపర్?3, 4 పరీక్షలు నిర్వహించనున్నారు. గ్రూప్-2 ప్రతి పేపరులో 150 ప్రశ్నలు 150 మార్కులకు నిర్వహించనున్నారు.

# ముత్యాలమ్మ విగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు

**హైదరాబాద్,డిసెంబర్ 11(పీసీడబ్ల్యూ న్యూస్):** సికింద్రాబాద్ కుమ్మరి గూడలోని శ్రీముత్యాలమ్మ గుడిలో అమ్మవారి పునఃప్రతిష్ఠ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ హాజరై ప్రత్యేక పూజలు, హోమాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. గతంలో సికింద్రాబాద్ ఆలయంలో జరిగిన సంఘటన దురదృష్టకరమని.. వెంటనే ప్రభుత్వం స్పందించి స్థానిక శాసన సభ్యుడి విజ్ఞప్తి మేరకు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో విగ్రహ పునఃప్రతిష్ఠ చేయడం జరిగిందన్నారు. అమ్మవారి ఆశీస్సులు అందజేసే విధంగా వేద పండితులతో పునఃప్రతిష్ఠ చేసుకొని దేవదాయ శాఖ మంత్రి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఎక్కడైనా దేవాలయాలు, ప్రార్థన మందిరాల పట్ల రాజకీయం చేయడం మంచిది కాదని హితవు పలికారు. ఆ ముత్యాలమ్మ వారికి రెండు చేతులు జోడించి ప్రజలంతా సుఖ సంతోషాలతో.. ఆయు ఆరోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. దేవాలయాలను కాపాడుకోవాలి.. విద్రోహం జరిగినపుడు అందరం కలిసి ఎదుర్కోవాలి కానీ రాజకీయాలు తగదు అన్నారు. ప్రజల విశ్వాసం కాపాడేలా తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఈ సందర్భంగా తెలియజేశారు. ముత్యాలమ్మ ఆలయంలో మంత్రి కొండా సురేఖ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ.. భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని అమ్మవారి ఆలయాన్ని ప్రభుత్వ ఖర్చుతో నిర్మించడంతో పాటు.. పంచలోక విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ట చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. కొంతమంది రాజకీయ లబ్ధికోసం మత విద్వేషాలను రెచ్చగొట్టడం మానుకోవాలని హెచ్చరించారు. శ్రీ ముత్యాలమ్మ తల్లిని బీజేపీ ఎంపీ ఈటెల దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందూ ధర్మానికి వ్యతిరేకంగా ఆలయంపై దాడి చేసిన వారిని ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు.



# తెలంగాణకి నంబర్ వన్ విలనే కాంగ్రెస్ పార్టీ

- రేవంత్ రెడ్డి ఉద్యమంలో పాల్గొనలేదు
- చరిత్రలో ఏ రోజు జై తెలంగాణ అనలేదు
- తెలంగాణ అనే పదం అసెంబ్లీలో ఆనాడు నిషేధించారు
- డిసెంబర్ 9న తెలంగాణ ఏర్పాటు ప్రకటనకు కారణం కేసీఆర్
- ఎవరో దయతోనో తెలంగాణ రాష్ట్రం రాలేదు
- తెలంగాణ ఉద్యమం, అమరులను అవమానపరుస్తున్నారు
- మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర విమర్శలు



**హైదరాబాద్,డిసెంబర్ 11(పీసీడబ్ల్యూ న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి తెలం గాణ గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంది అని మాజీ మంత్రి హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. రేవంత్ రెడ్డి చరిత్రలో ఏ రోజు జై తెలంగాణ అనలేదుఉద్యమంలో పాల్గొనలేదు అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. సంగారెడ్డిలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. డిసెంబర్ 9న తెలంగాణ ఏర్పాటు ప్రకటన వచ్చిందంటే కారణం కేసీఆర్ అని హరీశ్‌రావు తెలిపారు. కానీ ఎవరో దయతో వచ్చిందని సీఎం చెబుతుంటే ఇది తెలంగాణ ఉద్యమం, అమరులను అవమాన పరచడమే అని మండిపడ్డారు. తెలంగాణకి నంబర్ వన్ విలనే కాంగ్రెస్ పార్టీ. 2001లో కేసీఆర్ పార్టీ పెట్టకపోతే తెలంగాణ అనే మాటే లేదు కదా. తెలంగాణ అనే పదం అసెంబ్లీలో ఆనాడు నిషేధించారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలన, 16 ఏళ్ల టీడీపీ పాలనలో తెలంగాణ అనే పదం లేకుండా చేశారని హరీశ్‌రావు గుర్తు చేశారు. కేసీఆర్ కేంద్ర మంత్రిగా ఉండి ఢిల్లీలో 32 రాజకీయ పార్టీలను ఒప్పించి తెలంగాణకు అనుకూలంగా లేఖలు తెప్పించారు. 2004 నుంచి 2009 వరకు మాతో పొత్తు పెట్టుకుని తెలంగాణ ఇవ్వకుండా మోసం చేసిన పార్టీ కాంగ్రెస్. నవంబర్ 29 లేకపోతే డిసెంబర్ 9 ప్రకటన లేదు. డిసెంబర్ 9న తెలంగాణ ప్రకటన లేకపోతే జూన్ 2 లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరించి.. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని చాటిన నందిని సిధారెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు ఉద్యమాభివందనాలు తెలిపారు. 'కోటి రూపాయలు ముఖ్యం కాదు. కోట్లాది ప్రజల గుండెల తల్లి ముఖ్యం. అందుకే ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరించిన' అని ప్రముఖకవి, రచయిత నందిని సిధారెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. కోటి రూపాయల కన్నా, కోట్లాది ప్రజల గుండెల్లో కొలువైన తెలంగాణ తల్లే మిన్న, బతుకమ్మను తీసేయడం అంటే తెలంగాణ బతుకును అవమానించడమే అని, ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరిస్తూ.. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని చాటిన నందిని సిధారెడ్డికి హృదయపూర్వక ఉద్యమాభినందనలు తెలుపుతున్నట్లు హరీశ్‌రావు పేర్కొన్నారు. 'కోటి రూపాయలు ముఖ్యం కాదు. కోట్లాది ప్రజల గుండెల తల్లి ముఖ్యం. అందుకే ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరించిన' అని ప్రముఖకవి, రచయిత నందిని సిధారెడ్డి స్పష్టంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ తల్లిని మార్చటం అంటే తెలంగాణ ప్రతీకలను మార్చటమేనని, శిల్పుల గిరాకీ కోసం చరిత్రను వక్రీకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దురదృష్టవశాత్తు అదే శిల్పులు 'నాడు కేసీఆర్ ప్రభుత్వంతో ఖర్చుపెట్టించారు..ఈనాడు ఈ ప్రభుత్వంతో ఖర్చుపెట్టిస్తున్నారు' అని వాపోయారు. తెలంగాణ సాంస్కృతిక సోయిలేనివాళ్లే వెయ్యేండ్ల బతుకమ్మను లేకుండా చేశారని మంగళవారం ఆయన 'నమస్తే తెలంగాణ'కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో తేల్చిచెప్పారు. రాష్ట్రంలో మరోసారి ఫుడ్ పాయిజన్ కలకలం రేపింది. కలుషిత ఆహారం తిని విద్యార్థినులు అస్వస్థతకు గురైన ఘటన వికారాబాద్ జిల్లా తాండూరులో చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. పట్టణంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో మంగళవారం ఫుడ్ పాయిజన్‌తో 30 మంది విద్యార్థినులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎక్స్ వేదికగా స్పందించారు. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం అన్నారు.. అయినా విషాహారం సంఘటనలు మళ్లీ ఎందుకు జరుగుతున్నాయి సీఎం రేవంత్ రెడ్డి గారూ అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. మీ అసమర్థత బయటకు వస్తదనే కదా గురుకుల బాటలో మేము పాఠశాలలను తనిఖీ చేస్తే మా మీద కేసులు పెట్టి మీ మతిలేని మంత్రులను, ఎమ్మెల్యేలను మా పై ఉసిగొల్పింద్రు? మీకు చేతకాక పోతే గద్దె దిగండి కానీ, దయచేసి మా పేద పిల్లలను విషాహారంతో చంపకండి అని రేవంత్ రెడ్డి సర్కార్‌కు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు.

# కొండాపూర్ ఫ్లైఓవర్, గచ్చిబౌలి రోడ్డు విస్తరణ నిధులు పెంపు

**- రూ.446.13 కోట్లకు పెంచుతూ ఉత్తర్వులు జారీ**

**హైదరాబాద్,డిసెంబర్ 11(పీసీడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ నగరంలోని కొండాపూర్ వైపు నుంచి ఓఆర్ఆర్ వరకు ఆరు లేన్ల ఫ్లైవర్ (ఇరు వైపుల) నిర్మాణం, గచ్చిబౌలి శిల్పా లేఅవుట్ నుంచి గ్యాస్ కంపెనీ గుండా గచ్చిబౌలి జంక్షన్ వరకు 120 అడుగుల మేర రోడ్డు విస్తరణ పనులకు గతంలో మంజూరు చేసిన రూ.435 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం సవరించింది. రూ.11.13 కోట్ల మేర స్వల్పంగా పెంచి మొత్తం రూ.446.13 కోట్లు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ కమిషనర్ విజ్ఞప్తిని జాగ్రత్తగా పరిశీలించిన అనంతరమే గతంలో మంజూరు చేసిన నిధులను సవరించినట్టు ప్రభుత్వం వెల్లడించింది. ఆర్థిక శాఖ అనుమతితో ఈ ఉత్తర్వులు జారీ చేస్తున్నట్టు వివరించింది. ఈపీసీ (ఇంజనీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్) మాస్టర్ ప్లాన్ ప్రకారం నిర్మాణ పనులు చేపట్టనున్నట్టు పేర్కొంది. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా నిర్మాణ పనులకు అవసరమైన తదుపరి చర్యలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తీసుకుంటారని వివరించింది. కాగా 'వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం' (ఎస్ఆర్‌డీపీ) కింద ఈ ఫ్లైఓవర్, రోడ్డు విస్తరణ పనులను గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నిర్మించనుంది. ఇందుకు సంబంధించిన పనులు త్వరలోనే మొదలుకానున్నాయి. ఈ నిర్మాణాలకు పూర్తయితే నగరవాసులకు ట్రాఫిక్ కష్టాలు మరింత తగ్గనున్నాయి.

# ఆదర్శ పాఠశాలలో 'సే నో టు డ్రగ్స్' అవగాహన సదస్సు

- ముఖ్య అతిథిగా ఖానాపూర్ ట్రైనీ ఎస్సై రాజేష్





**ఖానాపూరం, డిసెంబర్ 11(పీసీడబ్ల్యూ న్యూస్):** బుధరావుపేట ఆదర్శ పాఠశాలలో పోలీసు శాఖ వారు డ్రగ్స్ వినియోగం వల్ల జరిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. పాఠశాల ఇంచార్జ్ కాసుల రవికుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఖానాపూర్ ట్రెయినీ ఎస్సై రాజేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులే నిజమైన దేశ సంపద అని, అటువంటి విద్యార్థులు ఎటువంటి దురలవాట్లకు లోనుకాకుండా చదువు పై దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. డ్రగ్స్ మహమ్మారిని గ్రామాల్లో లేకుండా తరిమికొట్టాలని, సైబర్ క్రైమ్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. క్రమశిక్షణ కలిగిన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఇంచార్జి ప్రిన్సిపల్ కాసుల రవికుమార్ మాట్లాడుతూ ఈ దురలవాట్ల వల్ల కలిగే నష్టాలను ఒక్కో విద్యార్థి కనీసం పదిమందికి తెలియజేయాలని కోరారు. లీడ్ ఫౌండేషన్ సమన్వయంతో పదివేల మంది విద్యార్థులకి ఈ అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. దీనిలో భాగంగా సే నో టు డ్రగ్స్ పోస్టర్లని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, రాజేందర్, వేణు, నర్సయ్య చారి, విగ్నేష్వర్, రాజ్ కుమార్, శ్రీనివాస్, విష్ణువర్ధన్, జేవియర్, స్రవంతి, నిర్మల, శిరీష, లావణ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ ఫెలోషిప్ అవార్డుకు రేణుకుంట్ల శివకుమార్ ఎంపిక



**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారతీయ దళిత్ సాహిత్య అకాడమీ ఏటా అందించే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ నకు ఎంపికైనట్లు శివనగర్ కు చెందిన రేణుకుంట్ల శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 8,9 ఢిల్లీలో జరిగే 40వ జాతీయ సదస్సులో అవార్డును తీసుకొని ఉండవలిసిందిగా కానీ కొన్ని అనివార్య కారణాల వల్ల వెళ్లలేదని, కానీ తన మాతృ సమానులు దేవాదాయ అటవీ పర్యావణ శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా తీసుకుంటున్నని వివరించారు. భారతీయ దళిత్, సాహిత్య అకాడమీ దక్షిణ భారత కార్య నిర్వాహక కార్యదర్శి డాక్టర్ జితేందర్ మను ఆహ్వానం పంపించినట్లు తెలిపారు. రేణుకుంట్ల శివకుమార్ అంబేద్కర్ భావాలు కలిగి ఎన్నో సమాజానికి మేలు చేసే పనులు చేస్తూ ముందుకు వెళుతూ ముఖ్యంగా దళితుల సమస్యల పట్ల స్పందిస్తూ పరిష్కారం చేస్తూ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకొని ప్రజా సేవ చేస్తున్న రేణుకుంట్ల శివకుమార్ నీ, డాక్టర్ జితేందర్ మను అభినందించారు. ఇంత గౌరవ ప్రదమైన అవార్డుకు తనని ఎంపిక చేసినందుకు డాక్టర్ జితేందర్ కి అవార్డు గ్రహీత రేణుకుంట్ల శివకుమార్ ధన్యవాదాలు తెలియజేశారు.

# సేవా భూషణ్ అవార్డు - 2024 అవార్డు అందుకున్న బ్లడ్ డోనర్, బ్లడ్ మోటివేటర్, కానిస్టేబుల్ కన్నె రాజు




**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** గత 20 సంవత్సరాలుగా రక్తదానం పై చేస్తున్న సేవలను గుర్తించి సేవా భూషణ్ అవార్డు - 2024 అందుకున్న బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు(స్విమ్మర్ రాజు) అవార్డు అందుకున్నారు. బుధవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ కాకినాడ వారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కాకినాడ డి కన్వెన్షన్ హాల్ లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒరిస్సా రాష్ట్రాలలో ఎలాంటి లాభాపేక్ష లేకుండా నిస్వార్థంగా, స్వచ్ఛందంగా, సామాజిక మార్పు కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మానవతావాదులను వివిధ రంగాలలో అత్యున్నతమైన సేవలు అందించిన వారికి సేవా భూషణ్ అవార్డు - 2024 అవార్డ్స్ ఇవ్వడం జరిగింది. ఇందులో రక్తదానంపై సేవలందించిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ (ఏ.ఆర్) పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న వరంగల్ జిల్లా, ఖానాపురం మండలం, రాగంపేట గ్రామానికి చెందిన కన్నె కుమారస్వామి - రమనీల దంపతుల పెద్ద కుమారుడు బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు). గత 20 సంవత్సరాలుగా స్వయంగా 35 సార్లు రక్తదానం చేయడం, తలసేమియా చిన్నారుల కోసం 63 రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం, ఇప్పటి వరకు అత్యవసర సమయంలో ఉన్న వారికి 17,665 మందికి ఉచితంగా రక్తం అందించడం, 5 రాష్ట్రాలలో రక్తదాన పై అవగాహన కల్పించడం, దీనితోపాటు అన్నదానం, అవయవదానం, విద్యాదానం, హరితహారం, స్వచ్ఛ - భారత్, కరోనా (కోవిడ్ - 19) కష్టకాలంలో ప్లాస్మాదానం ఇలా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు గాను అవార్డ్ అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన డిస్టిక్ కన్స్యూమర్ కమిషన్ కాకినాడ జడ్జి రఘుపతి వసంత కుమార్, డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ కాకినాడ విష్ణు రఘువీర్, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ (ప్రెసిడెంట్) బొడ్డపాటి దాసు, కర్రి భామి రెడ్డి, స్వామి నాయుడు, తబిత రత్న కుమారి, సత్యనారాయణ చేతుల మీదుగా " సేవా భూషణ్ అవార్డు - 2024 " ను అందుకున్నారు. ఈ అవార్డ్ ను రక్తదాతలందరికీ అంకితం చేస్తున్నానని రాజు తెలిపారు. అదే విధంగా నాకు అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్న నా కుటుంబ సభ్యులకు, బంధు మిత్రులకు, నా యొక్క గురువులకు, వరంగల్ పోలీస్ శాఖ వారికి, రక్తదాతలకు, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులందరికీ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆదమరిస్తే అంతే....

- ప్రమాదకరంగా రోడ్డు ప్రయాణం..
- పట్టించుకోని పాలకులు, అధికారులు







**నర్సంపేట, డిసెంబర్ 11(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నుండి మల్లంపల్లి రోడ్డు జాతీయ రహదారి 365 వెళ్ళే రహదారి దర్గాకు పక్కనే ఆనుకొని ఉన్న కల్వర్టు ఉన్నబడిన వర్షాలకు కోతకు గురైంది అధికారులు నామమాత్రంగా రిపేరు చేశారు కానీ క్రమక్రమంగా కల్వర్టుపై ఉన్న కంకర మట్టి జారి కాలువలో పడిపోవడంతో ప్రమాదకరంగా మారింది దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే ఈ రోడ్డు చీకట్లో కనిపించని గుంత కారణంగా చాలా వాహనాలు గుంతలో పడి ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ కల్వర్టు దగ్గర చాలా ప్రమాదాలు జరిగాయి, రోడ్డు ఇరుకుగా మారి పెద్ద పెద్ద వాహనాలు వస్తే ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంది ఈ మధ్యన ఒక లారీ కల్వర్టుపై రిపేరు వచ్చి ఆగిపోవడంతో గంట పాటు వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని నర్సంపేట పట్టణ భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి గూడూరు సందీప్ ఒక ప్రకటనలో డిమాండ్ చేసారు.

# రైల్వే సమస్యలపై పార్లమెంట్‌లో ప్రస్తావించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

- కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ డివిజన్ సహా పలు సమస్యలపై ప్రశ్నించిన ఎంపీ
- నష్కల్ నుండి హసన్ పర్తి మరియు నష్కల్ నుండి చింతలపల్లి బైపాస్ రీ అలైన్మెంట్ జరగాలని కోరిన ఎంపీ డా.కడియం కావ్య
- రైతులకు నష్టం జరగకుండా చూడాలన్న ఎంపీ డా. కడియం కావ్య
- కాజీపేటలో అదనపు ఫ్లాట్ ఫామ్ లను ఏర్పాటు చేయాలని ఎంపీ డా.కడియం కావ్య డిమాండ్



**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** లోక్ సభ ప్రశ్నోత్తరాల సమయంలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, కాజీపేట రైల్వే డివిజన్, బైపాస్ లైన్ అలైన్ మెంట్, ప్లాట్ ఫామ్ ల విస్తరణ తదితర అంశాలపై వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్ లో ప్రశ్నించారు. వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ప్రశ్నలకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ సమాధానమిచ్చారు. కాజీపేట లో రైల్వే వ్యాగన్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ సమగ్ర ఇంజిన్, కోచ్, వ్యాగన్ ల ఉత్పత్తి యూనిట్ గా అభివృద్ధి చేస్తున్నామని కేంద్ర మంత్రి వివరించారు. రాష్ట్ర విభజన చట్టం లో ఇచ్చిన హామీ మేరకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మిస్తున్నారా అని ఎంపీ డాక్టర్ కావ్య నేరుగా వేసిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ.. ప్రస్తుతం రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ లు అన్ని రకాల మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ లు గా అభివృద్ధి పరుస్తున్నామని కాజీపేట మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ లో సమగ్ర కార్యాచరణతో కూడిన పరిశ్రమను డెవలప్ చేస్తున్నామన్నారు. రైల్వే డివిజన్ ఏర్పాటు పై ఎంపీ వేసిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ గత ప్రభుత్వాలు విడుదల చేసిన నిధులతో పోలిస్తే ప్రస్తుతం 5 వేల కోట్ల పై చిలుకు నిధులు తెలంగాణ రాష్ట్రానికి రైల్వే పనులకోసం కేటాయించామని రైల్వే అభివృద్ధి విస్తరణ ప్రస్తుతం సునాయాసంగా జరుగుతున్నందున ఆ అంశం ఆలోచించటం లేదన్నారు. బైపాస్ రైల్వే లైన్ లు వ్యవసాయ రంగ కార్యకలాపాలకు అవరోధం గా నిలుస్తూ రైతులకు ఇబ్బందులు సృష్టిస్తున్నాయని ఎంపీ డాక్టర్ కావ్య వివరించగా.. ఈ అంశంలో పార్లమెంట్ సభ్యురాలు చేయబోయే సూచనలు పరిగణనలోకి తీసుకుంటామని మంత్రి స్పష్టమైన హామీ ఇచ్చారు. కాజీపేట స్టేషన్ ప్లాట్ ఫామ్ ల విస్తరణ అంశాన్ని ఎంపీ డా.కడియం కావ్య ప్రస్తావించగా తాము ఈ విషయంలో జాతీయ కార్యాచరణలో భాగంగా చేపట్టిన అమృత్ తరహా అభివృద్ధిని అమలుపరుస్తున్నామన్నారు.

# డోర్నకల్ ఎమ్మెల్యే పై భాష వక్రీకరణను ట్రోల్ చేసిన వ్యక్తులకు తగిన బుద్ధి చెప్పితీరుతాం

- కురవి మండల ప్రధాన కార్యదర్శి ఆవేద మోహన్ రావు

**కురవి, డిసెంబర్11(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం లోని మండల నాయకత్వ సమావేశంలో నిన్న జరిగిన శీతాకాల అసెంబ్లీ సమావేశాలలోని డోర్నకల్ ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ మాటతీరును కొంతమంది టిఆర్ఎస్ నాయకులు వక్రీకరించి దానిని వాళ్లకు అనుగుణంగా పెట్టి యూట్యూబ్లో మరియు ఇతర సోషల్ మీడియాలలో ప్రచారం చేయడం జరిగింది. ఈ తీరును కురవి మండల ప్రధాన కార్యదర్శి ఆవిర మోహన్ రావు తీవ్రంగా ఖండించడం జరిగింది. కురవి మండల నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ... రామచంద్రనాయక్ విద్యావేత్త వారి మాట్లాడిన తీరును వక్రీకరించడం చాలా చిగ్గుచేటుని, కావాలని కొంతమంది బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే పై బురద చల్లాలని చూస్తున్నారు. ముఖ్యంగా దీనికి సంబంధించి కురవి పోలీస్ స్టేషన్లో వారిపై కంప్లైంట్ ఇచ్చి తగిన చర్యలు తీసుకోవాలని ఎస్సై కి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది . గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను అన్యాయలకు గురిచేసి తప్పుడు కేసులు పెట్టి ప్రజలను ఇబ్బంది పెట్టారు. ఇలాంటి పెయిడ్ యూట్యూబర్ లను మరియు సోషల్ మీడియా వ్యక్తులను ఎమ్మెల్యే పై విమర్శలు చేయడం సిగ్గుచేటు ,ఎలాగైనా ఎమ్మెల్యేను బదనం చేయాలని కక్షపూరితంగా ఇలాంటి వక్రీకరణ సృష్టిస్తున్నారు అలాంటి వారినీ తగిన బుద్ధి, చెప్తామని హెచ్చరించారు. కురవి మండల ఉపాధ్యక్షులు బలగాని శ్రీనివాస్, కురవి ఆలయ ధర్మకర్త చిన్నం గణేష్, కురవి మండల యూత్ ఉపాధ్యక్షులు కొర్ని ,కురవి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బాధ వీరభద్రం, నల్లెల్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి మల్లయ్య, రేకుల తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బానోతు లాల నాయక్ , కాంగ్రెస్ నాయకులు కొమర భద్రయ్య, పాల్గొన్నారు.




# ఎమ్మెల్యేల ఒరియేంటేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ లోని మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ రిసోర్స్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ లో శాసన మండలి సభ్యులు, శాసనసభ్యులకు నిర్వహించిన ఒరియేంటేషన్ కార్యక్రమంలో మంత్రులు, సహచర ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో కలిసి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ నియోజకవర్గ ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కి శుభాకాంక్షలు తెలియజేసిన చైర్మన్ రవీందర్ రావు



**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రేటర్ హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ నూతన చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని, తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు బుధవారం డిసిసిబి డైరెక్టర్ కెసిరెడ్డి ఉపేందర్ రెడ్డి ని, కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట నాయకులు తదితరులు ఉన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ...!



**సీరోలు/డిసెంబర్11(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలం కోత్తూరు గ్రామానికి చెందిన దారం కిషన్ రావుతో పాటు పలువురి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ను మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్ కోత్తూరు గ్రామం లో పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో సీరోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండపల్లి కరుణాకర్ రెడ్డి. ఉపాధ్యక్షులు మలిశెట్టి వేణు. బుడిగె లక్ష్మయ్య. బోడ రమేష్. కర్ణ. చిప్పరపల్లి వెంకన్న. శ్రీను. క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సీరోల్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

**సీరోల్, డిసెంబర్ 11(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలం ఉప్పరగూడెం గ్రామ శివారులో పీక్ల తండా క్రాస్ రోడ్డు వద్ద మంగళవారం సాయంత్రం సీరోల్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ ని నిర్వహించారు. పెండింగ్ లో ఉన్న వాహనాల చల్లాన్లను ఎప్పటికప్పుడు క్లియర్ చేసుకోవాలని వారు తెలిపారు. వాహనదారులు హెల్మెంట్లు వేసుకొని ప్రయాణం చేయాలని వారు సూచించారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో ఎస్ఐ నగేష్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## గ్రూప్ -4 ఫలితాల్లో కమర్షియల్ ట్యాక్స్ జూనియర్ అసిస్టెంట్‌గా చాట్ల భువన సెలెక్ట్



**రామడుగు, డిసెంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలంలోని వెలిచాల సరస్వతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ రామడుగు మండలం వెలిచాలకు చెందిన చాట్ల భువన ఇటీవల ప్రకటించిన గ్రూప్ -4 ఫలితాల్లో కమర్షియల్ ట్యాక్స్ జూనియర్ అసిస్టెంట్‌గా సెలెక్ట్ కాగా సరస్వతి హైస్కూల్లో బుధవారం కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ఆమెను సత్కరించారు. ఆయన మాట్లాడుతూ భువన గవర్నమెంట్ ఉద్యోగం సాధించి ఊరికి, తాను చదువుకున్న స్కూల్కు మంచిపేరు తీసుకురావడం గర్వంగా ఉందన్నారు. అనంతరం ఆమెను శాలువా, బొకే, మెమొంటోతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయుడు చాట్ల ఆనందం, స్కూల్ కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, టీచర్స్ పాల్గొన్నరు.

## కస్తూరిబా గురుకుల పాఠశాలలో చలి తీవ్రతకు అస్వస్థతకు విద్యార్థినిలు గురి



**జగిత్యాల, డిసెంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లాసారంగాపూర్ మండల కేంద్రంలోనికస్తూరిభా గురుకుల పాఠశాలలో ఆరుగురు విద్యార్థినులు మంగళవారం రాత్రి చలి తీవ్రతకు వణుకుతో అస్వస్థతకు గురయ్యారు. సిబ్బంది వీరిని చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారుఅక్కడి నుండి మాతా శిశు ఆరోగ్య కేంద్రానికి తరలించారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన కాంగ్రెస్ మండల నాయకులు



**చిట్యాల, డిసెంబర్ 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శృంగారపు రంగాచారి ఉమామహేశ్వరుల ఏకైక పుత్రిక పూజిత. తరుణుల.వివాహం. హనుమకొండలోని కేఎల్ఎన్ ఫంక్షనల్లో జరుగుతున్న వివాహానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి మరియు కాంగ్రెస్ నాయకులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి చిరుకానుక అందజేసి శుభాకాంక్షలు తెలిపారు వారి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య ..చిట్యాల టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్. బీసీ సెల్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్.కాంగ్రెస్ నాయకులు ఆకుల ఆది రెడ్డి. ఆకుల రవీందర్. క్యాతం మార్కండేయ. కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్‌లో నైన్ పాక విద్యార్థులు

**చిట్యాల, డిసెంబర్ 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** జిల్లా స్థాయి గణిత టాలెంట్ టెస్టులో జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం నైన్ పాక జెడ్ పి హెచ్ ఎస్ నైన్ పాక పాఠశాల నుండి పాల్గొన్న జంగా ధనలక్ష్మి ,పదవ తరగతి విద్యార్థిని మొట్టమొదటి బహుమతి గెలుచుకుంది. ఈ అమ్మాయి ముందు జరగబోయే రాష్ట్ర స్థాయి గణిత టాలెంట్ టెస్టులో పాల్గొనుటకు మన జిల్లా తరఫునుండి ప్రాతినిధ్యం వహిస్తుంది. ఇది గొప్ప విజయం అంటూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి ఊర్మిళా రెడ్డి గారు మరియు గణిత ఉపాధ్యాయులు ప్రణీత.విజయశాంతి పేర్కొన్నారు మిగతా పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ ఎం సుధాకర్, ఎస్పీ స్వాతి, పల్లవి, ప్రవీణ్ కుమార్, సుజాత, రమేష్, రాజయ్య ,రఘు, బండి ప్రసాద్ గౌడ్, సుభాషిని మరియు నాగరాజు గారు అభినందించారు.



## రంగోత్సవ్" జాతీయ స్థాయి డ్రాయింగ్ కలరింగ్ పోటీలలో ప్రతిభ చాటిన సురభి హైస్కూల్ విద్యార్థులు



**గంగాధర, డిసెంబర్ 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం మండలంలోని మధురానగర్‌లో జాతీయస్థాయి రంగోత్సవ్ డ్రాయింగ్ కలరింగ్ పోటీలలో మండలంలోని మధుర నగర్ చౌరస్తాలో గల సురభి కాన్వెంట్ హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపినట్లు పాఠశాల కరస్పాండెంట్ వీరేశం తెలిపారు. బుధవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డ్రాయింగ్ కలరింగ్ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ ను విద్యార్థులకు కరస్పాండెంట్ వీరేశం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయస్థాయి కలరింగ్ పోటీలలో దాదాపు 109 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో 24 మంది విద్యార్థులు వివిధ కలరింగ్ లలో ప్రతిభను చూపినందుకుగాను వారందరికీ ప్రశంస పత్రాలతో పాటు మెడల్స్ ను అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వీర నర్సయ్య, కలరింగ్ నిర్వాహకులు కె రామానుజాచారి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ పార్టీ అధ్యక్షులు చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

● ముఖ్య అతిథులుగా పాల్గొన్న మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండపల్లి కరుణాకర్ రెడ్డి



**మహబూబాబాద్, డిసెంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** సిరోల్ మండలం చిలుక్కోయలపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊడుగుల వెంకన్న బుధవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ప్రయివేటు, కార్పొరేట్ హాస్పిటల్లలో చికిత్స పొందిన పేదలకు ప్రభుత్వం తరఫున చెక్కులు మంజూరు కాగా.. డోర్నకల్ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశానుసారం మేరకు లబ్ధి చేకూరింది. అదేవిధంగా ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండపల్లి కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఊడుగుల వెంకన్న మాట్లాడుతూ..పేదల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని.. అర్హులందరికీ సంక్షేమ ఫలాలు దక్కుతున్నాయని, పార్టీలకు అతీతంగా మేము పేద బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను వారికి సమకూర్చామని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో సిరోల్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బుడిగం లక్ష్మీనారాయణ, మాజీ యుపిఎస్ చైర్మన్ బుర్ర వెంకన్న,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా [పాలన] సమస్యలపై సిపిఎం ఇంటింటి సర్వే...



**బయ్యారం, డిసెంబర్ 11(పిసిడబ్ల్యూ న్యూస్):** సిపిఎం రాష్ట్ర పార్టీ పిలుపు మేరక బయ్యారం 1వ,వార్డు నుండి ప్రజా (పాలన) సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తామని ఇంటి ఇంటి సర్వే చేపట్టడం జరిగిందని, ఈ సర్వేలో అర్హులైన వారికి ఇండ్ల నిర్మాణం, పెన్షన్ సౌకర్యం, డ్రైనేజీ , రోడ్ల నిర్మాణం, విద్యుత్తు దీపాలు లేకపోవడం, వార్డులో రకాల సమస్యలు ప్రజల నుండి అడిగి తెలుసుకోవడం జరిగిందని, భూమి కలిగి ఉన్నటువంటి రైతులకు నేటికీ పట్టా పాస్ బుక్ కాలేదని, సదరం ధ్రువీకరణ పత్రం పొందిన వారికి నేటి వరకు వికలాంగులకు చెందిన పెన్షన్ రావటం లేదని, వడలల్లో ఉన్న చెత్తాచెదారం వల్ల దోమలు విపరీతంగా పెరిగి విశ్వ జ్వరాలు వస్తున్నాయని స్థానిక ప్రజలు సర్వే బృందానికి తెలియజేశారు.కళ్యాణ లక్ష్మి వంటి ప్రభుత్వ స్కీము పథకాలలో సమస్యలను కూడా సర్వే బృందం గుర్తించామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సర్వే బృందం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మండా రాజన్న,మండల కార్యదర్శి నంబూరు మధు, సి ఐ టి యు మండల కన్వీనర్ వల్లాల వెంకన్న ,ఎస్కే యకుబ్, పురుషోత్తం, మోహన్, రాము తదితరులు ఉన్నారు

## సివిల్ హాస్పిటల్ సూపరింటెండెంట్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి: అన్నమెల్ల సురేష్



**కరీంనగర్, డిసెంబర్ 11(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ సివిల్ హాస్పిటల్ కు వచ్చేటు వంటి ప్లాస్టిక్ కవర్లు, చెత్త, హాస్పిటల్లో వాడేటువంటి సర్జరీ గ్లౌజులు, మాస్క్, ఆపరేషన్లకు వాడే పేరుకుపోయిన చెత్తను ప్రత్యేక బయోహాజార్డ్ చెత్తను ఏర్పాటు చేయాలి, బయో మెడికల్ వేస్ట్‌ను క్లియర్ చేయడానికి శానిటేషన్ ఎమ్‌కెకి తెలియజేయనందుకు సూపరింటెండెంట్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి, ఈ చెత్త చెదరాల వల్ల చుట్టూ ప్రాంతాలలో దోమలు విజృంభిస్తున్నాయి, కాలని వాసులు రోగాల బారిన పడుతున్నారని సవరన్ స్ట్రీట్ కాలనీ వాసులు అన్నెమల్ల సురేష్, స్థానికులు కోరుతున్నారు.

## పంటలలో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడి సాదించవచ్చు

● జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న





**కురవి/డోర్నకల్, డిసెంబర్.11(పిసిడబ్ల్యూ న్యూస్):** ఉద్యాన పంటలలో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడి సాదించవచ్చునని జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్నఅన్నారు. బుదవారం ఉద్యానవన అధికారి, మండల ఉద్యాన అధికారులతో కలిసి కురవి, డోర్నకల్, మహబూబాబాద్ మండలాలలో పలు గ్రామాలలో సాగు లో వున్న పలు ఉద్యాన పంటలు, కూరగాయలు, మామిడి, జామ, బొప్పాయి,ఆయిల్ పామ్ పంటలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్బంగా రైతులుకు పలు సాంకేతిక సూచనలు తెలిపారు. సాధారణ పద్దతిలో టమాటా సాగు చేయడం కన్నా ట్రెల్లిస్ (ఎగబాకించే) పద్దతిలో సాగు చేయడం వలన మేలైన నాణ్యమైన దిగుబడులు తో పాటు ఎకరానికి లక్ష రూపాయల వరకు ఆదాయాన్ని పొందవచ్చన్నారు. మామిడి పూత, పిందె సమయం లో తీసుకోవాలసిన సస్య రక్షణ చర్యలు చేపట్టాలని, పంట మార్పిడి చేసి ఆయిల్ పామ్, బొప్పాయి పలు మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలని, మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని రైతులకు సూచించారు. ఈ క్షేత్ర సందర్శన లో ఉద్యాన అధికారి ఆర్ శాంతి ప్రియ, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ అధికారి చంద్ర ప్రకాష్, బిందు సేద్య ప్రతినిధి అగస్టిన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా కేంద్రంలో మీడియాపై దాడిని ఖండిస్తూ జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో నిరసన



**మల్లంపల్లి ప్రతినిధి, డిసెంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా కేంద్రంలో జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో మీడియాపై సినీ నటుడు మోహన్ బాబు దాడిని ఖండిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నిరసన తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘాల నాయకులు మాట్లాడుతూ హైదరాబాదులో మంగళవారం మంచు మోహన్ బాబు మీడియాపై దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. తక్షణమే అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మోహన్ బాబు మీడియా ప్రతినిధులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని అన్నారు. మీడియా ప్రతినిధులపై దుర్భాషలాడుతూ దాడి చేయడం సరికాదని అన్నారు. మీడియాపై దాడులు చేసే వారిపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని జర్నలిస్ట్ సంఘాలు ఆరోపించాయి. ఈ కార్యక్రమంలో మహమ్మద్ షఫీ అహ్మద్, పిట్టల మధుసూదన్, జంగిలి కోటేశ్వరరావు, గాదం దేవేందర్, జాలిగం శ్రీనివాస్, నర్రా రఘువీర్, ముకులోతు శరత్, మహమ్మద్ జలీల్, మాట్ల సంపత్, తోట అనిల్ కుమార్,గుగ్గిళ్ళ సుజన్, బానోతు వెంకన్న, సంజీవ, , ఆవుల వెంకన్న, సతీష్, సుమన్, , హరీష్, హరినాథ్ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు

## ఆర్థిక భారం తగ్గించేందుకే కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ పథకం: జిల్లా కలెక్టర్ దివాకర్



**మల్లంపల్లి ప్రతినిధి,డిసెంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** దనిరుపేదల ఆర్థిక భారం తగ్గించేందుకే రాష్ట్ర ప్రభుత్వం వివాహం చేసుకున్న నిరుపేద మహిళల కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు.బుధవారం వెంకటాపూర్ మండలంలోనీ రైతు వేదికలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ తో కలసి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను 59 మంది లబ్దిదారులకు పంపిణీ చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని ప్రభుత్వ అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఖజానాపై ఎనలేని ఆర్థిక భారం పడుతున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 లకే వంట గ్యాస్ సిలిండర్, పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నామని అన్నారు. మహిళ సంఘాలకు రుణాలు, ప్రభుత్వ అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జీ తహసిల్దార్ విజయ భాస్కర్, ఎం పి డి ఓ, ఎం పి ఓ, డిప్యూటి తహసిల్దార్, లబ్ధిదారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## డప్పుల కళాకారుల మోత పోస్టర్ ఆవిష్కరణ...

**చిట్యాల , డిసెంబర్ (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో పాటల పల్లకిలో 32 గంటలు దగాపడ్డ కళాకారుల డప్పుల మోత పోస్టర్ మండల కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కళాకారుల సంఘం నాయకులు జన్నె యుగంధర్ హాజరై మాట్లాడుతూ నిరుద్యోగ కళాకారులకు సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు కల్పించాలని ఈనెల 12, 13 తేదీల్లో తోటల పల్లకిలో 32 గంటల దాగాపడ్డ కళాకారుల డప్పుల మోత కార్యక్రమం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్నదని మన ప్రముఖ కవి గాయకులు నేర్నాల కిషోర్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సభకు మన రాష్ట్ర మంత్రులు మరియు ఎమ్మెల్సీలు ప్రజాప్రతినిధులు తెలంగాణ ప్రముఖ కళాకారులు విచ్చేస్తున్నారని అందుకు మన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కళాకారులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గాయకులురచయితలు దాసారపు నరేష్ మ్యాదరి సునీల్ వైనాల రమేష్ పుల్ల ప్రతాప్ కోట మహేందర్ మంద జగన్ దూడపాక శ్రీనివాస్ డప్పురాజు తదితరులు పాల్గొన్నారు.



# విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి

● క్రీడల్లో గెలుపు ఓటమిలు సహజం: సీతక్క







**ములుగు ప్రతినిధి, డిసెంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** క్రీడల్లో గెలుపు ఓటమి సహజమని, గెలుపొందిన క్రీడాకారులు ఉప్పొంగిపోకుండా క్రీడ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఓటమి చెందిన క్రీడాకారులు కృంగిపోకుండా గెలుపు కోసం ప్రయత్నించాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం ములుగు మండలంలోని జాకారం గ్రామంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీలలో రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలసి గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి క్రీడాకారుల తో కలసి కబ్బడి ఆడి అందరిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థిని విద్యార్థులు తమలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలుగులోకి తేవాలని, ప్రతి సంక్రాంతికి ముందు ఇలాంటి క్రీడలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నదని అన్నారు. ప్రతి విద్యార్థికి క్రీడలు ఎదగడానికి బోధపడతాయని, క్రీడల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు ఆరోగ్య కరంగా ఉంటారని తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రతిరోజు నడక, పరుగు వ్యాయామం చేయాలని, ఎండకు ఎండి వానకు తడిసిన వారే ఆరోగ్యకరంగా ఉంటారని తెలిపారు. ఇలాంటి క్రీడల్లో పాల్గొనకుండా పెంపకం కోళ్ల లాగా పెరగవద్దని, తరగతి గదుల్లో విద్యను అభ్యసించిన తరహాలోనే క్రీడలలో పాల్గొనాలని సూచించారు. మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులను జిల్లా స్థాయికి జిల్లా స్థాయి లో రాణించిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల శాఖ అధికారి తుల రవి, ఎంపి డి ఓ రామక్రిష్ణ, సంబంధిత అధికారులు విద్యార్థి విద్యార్థులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# జిల్లా సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ...




**కరీంనగర్ జిల్లా, (ఎల్ఎండి) డిసెంబర్ 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** అక్రిడిటియేషన్‌తో సంబంధం లేకుండా జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులను ప్రభుత్వం అందించనుందని (TUWJ- IJU) రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ, ప్రకటించారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (ఐజేయూ అనుబంధం) కరీంనగర్ జిల్లా సర్వసభ్య సమావేశం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీలోని శ్రీ తాపాల లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ఆవరణలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. పదవి విరమణ పొందిన జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. అలాగే నివేశన స్థలాలను మంజూరు చేయాలని ఆయన కోరారు.

# అక్రమ కేసులకు భయపడేది లేదు

● నర్సంపేట మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ

**నర్సంపేట డిసెంబర్ 11, (పీసీడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులతో పెట్టించిన అక్రమ కేసులతో జైలు పాలై గత 5 రోజులుగా జైలు జీవితం గడిపి జైలు నుండి విడుదలైన బిఆర్ఎస్ పార్టీ నాయకులు నర్సంపేట మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ,1వ వార్డు కౌన్సిలర్ దేవోజు సదానందం,నర్సంపేట రూరల్ మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు కడారి రవి,పట్టణ ప్రధాన కార్యదర్శి వెన్నుముద్దల శ్రీధర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్స్ మండల శ్రీనివాస్,పెండం వెంకటేశ్వర్లు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మద్దెల సాంబయ్య, పైసా ప్రవీణ్, పెరుమండ్ల రవి, కొమ్ముల కరుణాకర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయంగా ఉండాల్సిన పోలీసులే అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడం దారుణం అని అన్నారు. ఇలాంటి అక్రమ కేసులకు భయపడేది లేదు అన్నారు. నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ మునుముందు ప్రజల కోసం ప్రజాక్షేత్రంలో ఇంకా ఎలాంటి పోరాటాల కైనా సిద్ధంగా ఉంటామని తెలిపారు. అక్రమ కేసులను న్యాయపరంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు.



# సిపిఎం అధ్వర్యంలో ప్రజా సమస్యలపై ఇంటింటి సర్వే

● ప్రజలకు ఇచ్చిన హామీల అమలకు పోరాటాలు: సిపియం



**గార్ల, డిసెంబర్ 11(పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ లు, ఇతర హామీలను అమలు చేసేంత వరకు ప్రజలను సమికరించి పోరాటాలు చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి అన్నారు. మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామం,గార్ల 2వ, శాఖ, అంబేద్కర్ నగర్ లో సిపిఎం అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే ను బుధవారం ప్రారంభించి మాట్లాడారు. ఈ సర్వే లో ఇండ్లు,ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డు లు లేని పేదలు, గృహ జ్యోతి,గ్యాస్ సబ్సిడీ, రైతు రుణాలు మాఫీ కాని వారు అనేక సమస్యలను సర్వే బృందం దృష్టి కి తీసుకు వచ్చినట్లు తెలిపారు. యంత్రాల వలన పలువురు వ్యవసాయ కూలీలు, కూలీ పనులు దొరక ఇబ్బందులు పడుతున్నామని ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. రేషన్ షాపు ల ద్వారా సన్న బియ్యం ఇవ్వాలని, నిరుద్యోగులకు అయా కులాల సంక్షేమ బోర్డు ల ద్వారా వ్యక్తి గత రుణాలు మంజూరు చేయాలని సర్వే బృందం దృష్టి కి తీసుకు వచ్చారని తెలిపారు. సర్వే లో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఇంటింటి సర్వే చేసి అధికారుల దృష్టి కి తీసుకు వెళ్ళనున్నట్లు తెలిపారు. సిపిఎం మండల నాయకులు వంగూరి వెంకటేశ్వర్లు, మల్లెల నాగమణి,అయా శాఖల కార్యదర్శులు అలవాల రామకృష్ణ, వంగూరి కొండయ్య, సహాయ కార్యదర్శి బానోత్ నరేష్,శాఖ సభ్యులు కేళోత్ బాల, వంగూరి వీరభద్రం,గుగులోత్ సీతారాం, వంగూరి పద్మ,జి.వీరభద్రం, ఎస్.నాగరాజు, ఎస్.కె బాజీ,కార్యకర్తలు యం. కొండయ్య, సురేష్, ఉపేందర్, సిహెచ్. వెంకటరమణ,డి.ఎల్లయ్య,బి.గిరి,ఉమా,కె.సుజాత, పద్మ,కమల, వి.సాయి తదితరులు ఉన్నారు.

# వివిధ శుభ కార్యక్రమాలకు హాజరైన మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి



**టేకుమట్ల, డిసెంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు మాదం కొమరయ్య పద్మ దంపతుల కుమారుడి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఆసిరెడ్డిపల్లి అమ్మ గార్డెన్ ఈరోజు వెలిశాల గ్రామానికి చెందిన ఇరిగేసి రమాదేవి సంపత్ రావు కూతురి వివాహ వేడుకలో పాల్గొని నూతల వధూవరులను ఆశీర్వదించారు టేకుమట్ల మండల కేంద్రానికి చెందిన పెద్దోజు రాధిక రాజు కూతుర్ల నూతన వస్త్రా పల పుష్ప అలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారువెలిశాల గ్రామానికి చెందిన మారం శ్రీనివాస్ రజిత కూతురి ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి హాజరై మూడుముళ్ల బంధంతో ఒక్కటబోతున్న వధూవరులు ఆశీర్వదించిన టేకుమట్ల మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి ఈ కార్యక్రమంలో స్వామి రావు సంపత్ రావు ఎలాబోయిన రాజేందర్ జంగా పెళ్లి సారయ్య సర్వతం రెడ్డి మరియు వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.

# ప్రత్తి తరువాత నువ్వు సాగు రైతుకు అదనపు లాభం..

● జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ కోఆర్డినేటర్ "డా". కె. మదన్ మోహన్ రెడ్డి



**కరీంనగర్ జిల్లా, డిసెంబర్ 11, (పీసీడబ్ల్యూ న్యూస్):** జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో ఈ రోజు ఇళ్ళంతకుంట మండలములోని పొత్తూరు గ్రామము నందు వ్యవసాయ శాఖ వారితో కలిసి "నువ్వులో మెరుగైన రకం జగిత్యాల తిల్ 1 (JCS 1020)" మీద రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ శాస్త్రవేత్త మరియు కోఆర్డినేటర్ డా. కె. మదన్ మోహన్ రెడ్డి యసంగిలో వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు ముఖ్యంగా మొక్కజొన్న, వేరుశనగ, శనగ, నువ్వులు, పొద్దుతిరుగుడు మరియు కుసుమ పంటలను రైతులు సాగు చేయాలని సూచించారు. అలాగే ఈ పంటల యొక్క యాజమాన్య పద్ధతులను వివరించారు. అదే విధంగా ప్రస్తుతం రైతులు పంటలు కోసిన తరువాత పంట వ్యర్థాలను తగలబెడుతున్నారని, ఇలా చేయడం వలన నేలకి మరియు పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని రైతులకు తెలియజేశారు. పంట వ్యర్థాల యాజమాన్యంలో వరిలో మల్చర్ మరియు ప్రతిలో బయో శ్రెడ్డర్ వినియోగం మరియు ప్రాముఖ్యతను తెలియజేశారు. అలాగే ప్రత్తి పంట కాలాన్ని పొడిగించకుండ ప్రత్తి పంటను తీసేసిన తరువాత నువ్వులలో మెరుగైన జడ కాతాతో అధిక దిగుబడినిచ్చే రకమైన జగిత్యాల తిల్ 1 (JCS 1020) ని సాగు చేయడం వలన రైతులకు మరింత లాభం చేకూరుతుందని తెలిపారు. తదనంతరం జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ శాస్త్రవేత్త డా.ఎమ్.రాజేంద్ర ప్రసాద్ యాసంగి వరిలో వచ్చు చీడ పీడల యాజమాన్య పద్ధతుల పై రైతులకు అవగాహన కల్పించారు. తదనంతరం రైతులకు నువ్వు విత్తనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారిని లలిత మరియు ఉత్తమ రైతులు రవీందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, మహేష్ మరియు రైతులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ మండల నాయకులు



**చిట్యాల, డిసెంబర్ 11(పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రనికి చెందిన శృగరపు రంగాచారి గారి ఏకైక పుత్రిక పూజిత వేడ్స్ వరుణ్ గార్ల వివాహ వేడుక పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన భరత రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ పటేల్ నూతన వదూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అయన వెంట పాండ్రాల వీరా స్వామి బైరం భద్రయ్య పెరుమండ్ల రవీందర్ గౌడ్ మియపురం రమణ చారి శేరి రవి గంగదరి రాజు బుర్ర రవీందర్ తదితరులు ఉన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర, డిసెంబర్ 11 (పీసీడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి కొక్కెరకుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త దామర రమేష్ భార్య దామర కల్పన ఆరోగ్యం బాగాలేదని తెలుపగా హాస్పిటల్ మేనేజ్మెంట్‌తో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని చెప్పి తక్షణ సహాయంగా రూ. 5000 అందచేసిన చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం.

# ఇందిరమ్మ ఇంటి సర్వేకు ప్రజలు సహకరించాలి: ధనియాకుల రామారావు



**గార్ల, డిసెంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలలో ముఖ్యమైన పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చనుంది. ఈ క్రమంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే లో మండల ప్రజలు, అధికారులకు సహకరించాలని గార్ల మండల కాంగ్రెస్ అద్యక్షుడు దనియాకుల రామారావు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల సర్వే జరుగుతున్న క్రమంలో ఇంటి స్థలం కాగితాలు, ఇంటి పన్నుల బకాయిలు లేకుండా రసీదులు మీ దగ్గర ఉంచుకోవాలని సర్వేకు వచ్చిన వారికి సహకరించాలని కోరారు. ఆయా గ్రామపంచాయతిలోని కాంగ్రెస్ బూత్ కమిటీ సభ్యులు ,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పేదవారికి సహకరించి వారికి అవగాహన కల్పించాలని నిరుపేదలకు అండగా నిలిచి ప్రభత్వ సంకల్పాన్ని సద్వినియోగం చేసేందుకు కృషి చేయాలని కోరారు.

# చిన్నారిని ఆశీర్వదించిన ప్రజాప్రతినిధులు

**టేకుమట్ల, డిసెంబర్ 11(పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండల కేంద్రానికి చెందిన పెద్దోజు రాజు రాధిక కూతుర్ల నూతన వస్త్ర ఫలపుష్పాలంకరణ కార్యక్రమం మండల కేంద్రంలోని పి ఎమ్ ఆర్ ఎం ఫంక్షన్ హాల్ లో జరుగగా ప్రజాప్రతినిధులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో మాజీ వైస్ ఎంపీపీ సట్ల కొమురయ్య,మాజీ ఎంపీటీసీ ఆది సునీత రఘు,సర్పంచ్ ల ఫోరమ్ మాజీ అధ్యక్షులు గునిగంటి మహేందర్, మాజీ ఉప సర్పంచ్ బోండ్ల నర్సయ్య,బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దావు రఘు, పొలాల వెంకట్ రెడ్డి, ఎం ఎస్ పి జిల్లా నాయకులు రాం రాంచందర్, అంబాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# మండలం సాధించిన ఘనులు.... సాధన సమితి యువకులు

- సీతక్క స్ఫూర్తితో మండలం కై పోరు...
- సాధనా సమితి పేరుతో జనంలోకి...
- ఇచ్చిన మాట కోసం సీతక్క మండలం ఏర్పాటు....
- ప్రజల ఆకాంక్ష మేరకే మల్లంపల్లి మండలం ఏర్పాటు...
- ముందు తరాలకు స్ఫూర్తి దాయకం మల్లంపల్లి మండలం









**మల్లంపల్లి ప్రతినిధి, డిసెంబర్ 11 (పిసీడబ్ల్యూ న్యూస్):** ఉద్యమాలకు పెట్టింది పేరుగా మల్లంపల్లి మారిపోయింది.నాడు తెలంగాణ ఉద్యమ సమయంలోనూ,అలాగే నేడు మల్లంపల్లి మండలం ఏర్పాటు కోసం ఎంతో మంది మేధావులు, కవులు, యువత నడుంబిగించి ఉద్యమాన్ని తార స్థాయికి తీసుకెళ్లి మండలం ఏర్పాటు అయ్యే వరకు విశ్రమించని సూర్యుడిల వెలుతురును ఇచ్చిన గోల్కొండ రాజు ముందు తరాల యువతకు స్ఫూర్తి దాయకంగా నిలవనున్నారు. **-ఉద్యమాల గడ్డ మల్లంపల్లి అడ్డా....** తెలంగాణ ఉద్యమ సమయంలోనూ,అలాగే ములుగు జిల్లా మల్లంపల్లి మండలం ఏర్పాటు కోసం 2014 నుండి గత మాజీ సర్పంచ్ గోల్కొండ రవి అలాగే చందకుమార్ ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉవ్వెత్తున లేచాయి. తెలంగాణ ఉద్యమంతో ఉద్యమ ప్రస్థానాన్ని పునికి పుచ్చుకున్న స్థానిక యువకులు మల్లంపల్లి మండల సాధన సమితి పేరుతో గోల్కొండ రాజు అధ్యక్షతన కమిటీ గా ఏర్పడి మండల ఏర్పాటు కోసం పోరాటాన్ని ఉధృతం చేశారు.నాటి నుంచి నేటి వరకు ఉద్యమాలకు పెట్టింది పేరుల మల్లంపల్లి మారిపోయింది. **-కార్యాసాదకులుగా సాధన సమితి నాయకులు ....** మల్లంపల్లి మండల ఏర్పాటు కోసం మల్లంపల్లి మండల సాధన సమితి నాయకులు వినుత్న మైన కార్యాక్రమాలతో ఉద్యమాన్ని కొత్త పుంతాలు తొక్కించారు. అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని మండల ఆకాంక్షను తెలియచేసే విధంగా కార్యక్రమాలు చేపట్టారు. గత ప్రభుత్వ ముఖ్యమంత్రి కెసిఆర్ గ 2019 ములుగు ప్రజా ఆశీర్వాద సభలో మల్లంపల్లి ని మండలంగా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ అంశాన్ని ఉద్యమ కార్యక్రమంలో భాగంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఎందుకు మండలంగా ఏర్పాడాలి అనే అంశం, మండలం ప్రయోజనాలను సామాన్య జనానికి అర్ధమయ్యేలా చెయ్యడంలో గోల్కొండ రాజు టీమ్ వినూత్న కార్యక్రమాలను నిర్వహించింది. **- ఉద్యమానికి ఊపిరిపోసిన సాధన సమితి తెగింపు ..**జులై 26 2022న బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్తగా ఏర్పడిన మండలాల జాబితాను విడుదల చేసినప్పుడు ఆ జాభితాలో మల్లంపల్లి పేరు లేకపోవడంతో సాధన సమితి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చెప్పట్టింది. ఈ కార్యక్రమంలో సాధన సమితి నాయకులు పెట్రోల్ పోసుకొని ఆత్మహతి కి పాల్పడ్డారు. ప్రాణాలు సైతం పణంగా పెట్టి చేస్తున్న సాధన సమితి ఉద్యమానికి మల్లంపల్లి ప్రజల మద్దతుతో పాటు చుట్టుపది గ్రామపంచాయతీల నాయకుల కలయికతో యుద్ధం ఇంకా మిగిలే ఉంది అనే శీర్షికలో ఉద్యమ శిభీరాన్ని ఏర్పాటు చేసి 100 రోజులు నిరంతరంగా అనేక రూపాలలో మండల ఆకాంక్షను తెలిపారు. 9రాష్ట్రంలో ఉన్న ప్రతి మంత్రి కి ఎదురైన ప్రతి ఎమ్మెల్యేకు వినతి పత్రాలు ఇవ్వడమే కాకుండా, రాస్తారోకోలు ధర్నాలు ర్యాలీలు వంట వార్పు తోపాటు కలెక్టరేట్ ముట్టడి అసెంబ్లీ ముట్టడి, వ్యూహాత్మాకమైన ఎత్తు గడలతో ఎదురు వచ్చినా ప్రతి సందర్భాన్ని మండలం కోసం అందిపుచ్చుకొని ఉద్యమ కార్యక్రమాలు చేపట్టారు. ఒకింత సాధన సమితి నాయకుల ఆశయం , ప్రతి ఆలోచన, వ్యక్తిగత జీవితాంఘా అన్వయించుకున్నారు. మండలం కోసమే కేటాయించారు. **- మండలం ఏర్పాటు కోసం జేడీ సర్వ ప్రయత్నం....** ప్రభుత్వ పక్షాన ములుగు జిల్లా ఇన్చార్జి జడ్పీ చైర్మన్గా గతంలో కొనసాగిన మల్లంపల్లి వాస్తవ్యుడైన కుసుమ జగదీశ్వర్ మండల ఏర్పాటు కోసం పరితపించిన పార్టీ అంతర్గత సమస్యల వల్ల ఆలస్యాన్ని చవిచూశాడు అనేకరకాలుగా ప్రయత్నాలు చేసాడు, ముఖ్యమంత్రి కెసిఆర్ నోటివెంట హామీ ఇప్పించేంత కృషి చేసినప్పటికి చివరకు అంతిమ ఫలితం చూడలేకపోయాడు. మొదటినుండి ఉద్యమ నేపథ్యం ఉన్న కుసుమ జగదీశ్వర్ సాధన సమితి ఉద్యమాన్ని గౌరవించాడు ఒక సందర్భంలో మల్లంపల్లి మండల ఏర్పాటు కోసం ఏడు ఎంపీటీసీల పార్టీ నిబంధన కోసం నర్సంపేట నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలను కలుపుకోవడానికి నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ని ఒప్పించే ప్రయత్నంలో మండలం కోసము తన ఆత్మా భీమానాన్ని సైతం పక్కనపెట్టి పాద నమస్కారాలతో ఒప్పించే ప్రయత్నం చేశారని అయినప్పటికీ ప్రభుత్వము ఆయన ఆకాంక్షలు నెరవేర్చలేదని సమాచారం. అకస్మాత్తుగా అనారోగ్య కారణంతో కుసుమ జగదీశ్వర్ మరణించడంతో మల్లంపల్లి స్థానిక ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. జేడీ మల్లంపల్లి గా మండలాన్ని ప్రకటించాలని మండల సాధన జేఏసీ ప్రభుత్వాన్ని కోరింది. మంత్రి సీతక్క కూడా హామీ ఇచ్చి అమలు చేస్తుంది. **-మల్లంపల్లి మండల సాధన జేఏసీ ఏర్పాటు ... పతాక స్థాయికి మండల ఉద్యమం.** మల్లంపల్లి మండల సాధన సమితి ఉద్యమం ఉధృతంగా నడవడం 2023 ఎమ్మెల్యే ఎలక్షన్స్ దగ్గర పడుతుండడంతో 10 గ్రామ పంచాయతీల ఎంపీటీసీలు సర్పంచులు పార్టీ నాయకుల తో సాధన సమితి నాయకులు చర్చల తో ఏకాభిప్రాయంతో ఉద్యమాన్ని తారస్థాయికి చేర్చేందుకు అన్ని జెండాలు పక్కనపెట్టి మల్లంపల్లి ఏజెండాగా మల్లంపల్లి మండల సాధన జేఏసీని ఏర్పాటు చేశారు. దీనికి సైతం అధ్యక్షుడిగా అన్ని రాజకీయ పార్టీలు కలిసి సాదన సమితి అధ్యక్షుడు గోల్కొండ రాజుని ఎన్నుకొని ఉద్యమాన్ని నడిపే బాధ్యతను అప్పజెప్పారు. ఆ తర్వాత జరిగిన 10 గ్రామ పంచాయతీల ఎంపీటీసీలు సర్పంచులు నాయకులతో చేసిన మహాధర్నా ర్యాలీతో ప్రభుత్వానికి ప్రజల ఆకాంక్షను తెలియజేయడంలో విజయవంతం అయ్యారు. ఈ కార్యక్రమం తో బీఆర్ఎస్ ప్రభుత్వం తలొగ్గి 2023సెప్టెంబర్ 23 ప్రైమరీ గెజిట్ విడుదల చేయగా అతర్వాత శాసన సభ ఎన్నికలు జరగడం ప్రభుత్వ మారడం నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం లో మంత్రిగా సీతక్క ఫైనల్ గెజిట్ విడుదల చేయడానికి ప్రయత్నం చేసినప్పుడు ప్రైమరీ గెజిట్లో కొన్ని సమస్యలు ఏర్పడ్డాయి. అయినప్పటికీ ఇచ్చిన మాట కోసం ప్రజలకు ఇచ్చిన మాట కోసం సమస్యలన్నిటిని పరిష్కరించి రెండు రెవెన్యూ గ్రామాలు 10 గ్రామపంచాయతీలతో ములుగు లో పదవ మండలంగా మల్లం పల్లిని మండలంగా ఏర్పాటు చేస్తూ ఫైనల్ గెజిట్ ను ప్రభుత్వం విడుదల చేసింది. **మంత్రి సీతక్క కృషి అభినందనీయం...** టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతిపక్షంలో ఎమ్మెల్యే గా ఉన్న సీతక్క సాధన సమితి ఉద్యమానికి పూర్తి మద్దతును ఇవ్వడమే కాకుండా అసెంబ్లీలో సైతం తన గొంతు ఎత్తి ప్రభుత్వాన్ని నిలదీసింది. ప్రస్తుతం మంత్రి హోదాలో ఉన్న సీతక్క అదే స్థాయిలో ప్రైమరీ గెజిట్లో ఉన్న సమస్యలన్నీ పరిష్కరించి ఇచ్చిన మాట కోసం మండలాన్ని ఏర్పాటు..చేయడంతో మల్లంపల్లి మండల పరిధి ప్రజలందరూ హర్షం వ్యక్తం చేశారు.

# వరంగల్ నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపట్టాలి
- నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలి





**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ నగర అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ, వరంగల్ జిల్లా ఇన్-ఛార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా పర్యటనలో అక్కడి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అనేక హామీలు ఇచ్చారని, ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకుని వరంగల్ నగర అభివృద్ధి పనులను యుద్ధ ప్రతిపాదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ నగర అభివృద్ధిపై బుధవారం సచివాలయంలోని తన కార్యాలయంలో వరంగల్ జిల్లా మంత్రులు శ్రీమతి కొండా సురేఖ, ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డిలతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా వరంగల్ నగర అభివృద్ధి, ఐఆర్ఆర్, ఓఆర్ఆర్ , భద్రకాళి చెరువు, విమానాశ్రయం తదితర అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రతి ప్రాజెక్టు కు సంబంధించిన డీపీఆర్ లను త్వరితగతిన తయారు చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. వరంగల్ నగరంలో నిర్మించే రింగ్ రోడ్డు జాతీయ రహదారులకు కనెక్టివిటీ ఉండేలా చూడాలని, ఈ ప్రాజెక్టుకు భూసేకరణను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని సూచించారు. ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణను యుద్ధప్రాతిపదికన భద్రకాళి చెరువు శుద్దీకరణపనులను వేగవంతంగా చేపట్టాలని ఆదేశించారు. ప్రాధాన్యత క్రమంలో పనులను చేపట్టి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ కార్యదర్శి దాన కిశోర్, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ శ్రీదేవి, మైనింగ్ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్ లు డాక్టర్ సత్య శారదా, పి. ప్రావీణ్య, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు మంజూరుకై 17న హైదరాబాద్‌లో తపస్ ధర్నా

**జగిత్యాల, డిసెంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈనెల 17న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించనున్నట్లు తపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య బోయినపల్లి ప్రసాద్ రావులు తెలిపారు. ఈ మేరకు బుధవారం స్థానిక గీతా విద్యాలయ ఆవరణలో ధర్నా పోస్టర్లు ఆవిష్కరించిన సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న 4 డి. ఏ లను వెంటనే విడుదల చేయాలని... ఉద్యోగులు తమ అవసరాలకు దాచుకున్న జిపిఎఫ్ సంపాదిత సెలవుల మొత్తాలు రిటైర్మెంట్ బెన్ఫిట్లు మెడికల్ రియంబర్స్మెంట్ తదితర బిల్లులు ఏళ్ల తరబడి పెండింగ్లోఉన్నాయిఅన్నారు ..వెంటనే మంజూరు చేయాలని కోరారు.. ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లకు ప్రభుత్వం స్పందించి వెంటనే బిల్లులుమంజూరుచేయాలన్నారు ఉపాధ్యాయులకు న్యాయంగా రావలసిన పి. ఆర్. సి. ని వెంటనే మంజూరు చేయాలన్నారు .. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఐల్నేని నరేందర్ రావు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఒడ్నాల రాజశేఖర్ జిల్లా నాయకులు వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు పాల్గొన్నారు.



## వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



**టేకుమట్ల, డిసెంబర్ 11(పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మాదం కొమరయ్య కుమారుడు – రేణుక వివాహానికి టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి జ్ఞాపకం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్, జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు ఆడెపు సంపత్, జిల్లా నాయకులు దొంతుల శ్రీను,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నాంపల్లి వీరేశం,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పొన్నం సాంబయ్య, కోశాధికారి శాస్త్రాల కిరణ్ ,మద్దెల కుమార్,దాసరి కుమార్,యువజన నాయకులు అజయ్, ప్రసాద్ తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## సుడా నిధులతో నిర్మించనున్న మహిళ సమాఖ్య భవనానికి భూమి పూజ...



**కరీంనగర్, డిసెంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ లోని 22 వ డివిజన్ లో సుడా నిధులతో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవనానికి భూమి పూజ చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి. జిల్లా అడిషనల్ కలెక్టర్ మరియు సుడా వైస్ చైర్మన్ ప్రఫుల్ దేశాయ్, స్థానిక కార్పొరేటర్ గంట కల్యాణి శ్రీనివాస్, దండి రవీందర్ ముల్కల కవితలు పాల్గొన్నారు.

## క్రెడిట్ ఆక్సిస్ గ్రామీణ లిమిటెడ్ ఆధ్వర్యంలో సుబేదారి పోలీసులకు 10 బారికేడ్లు, 30 కుర్చీల అందజేత



**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలోని ట్రాఫిక్ సమస్యను గుర్తించి సిఎస్ఆర్ నిధులతో క్రెడిట్ ఆక్సిస్ గ్రామీణ లిమిటెడ్, క్రెడిట్ ఆక్సిస్ ఇండియా ఫౌండేషన్ వారు బుధవారం 10 బారికేడ్ల తో పాటు, పోలీస్ స్టేషన్ అవసరాల నిమిత్తం 30 కుర్చీలను సంస్థ ప్రతినిధులు సుబేదారి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి కి, అట్టి సంస్థ ప్రతినిధులు అయినా రీజినల్ మేనేజర్ చంద్రశేఖర్ ఏరియా మేనేజర్ నరేష్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా సుబేదార్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. సామాజిక దృక్పథంతో ముందుకు వచ్చి బారికేడ్లు, కుర్చీలను అందజేసిన సంస్థకు, వారి బృందానికి ప్రత్యేకంగా ప్రశంసించారు.సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ.. రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య దృష్ట్యా సుబేదారి పోలీస్ స్టేషన్ కు 10 బారికేడ్లు మరియు స్టేషన్ అవసరాల నిమిత్తం 30 కుర్చీలను అందజేయడం జరిగిందని, భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని సామాజిక కార్యక్రమలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న జర్నలిస్టులు



**రామడుగు, డిసెంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సంకిటి తిరుపతిరెడ్డిఆధ్వర్యంలోకరీంనగర్ జిల్లా టియూడబ్ల్యూజే (ఐజేయు ) జిల్లా శాఖ కమిటీ ఎన్నికలు బుధవారం ఎల్ఎండి కాలనీలోని తాపాల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జరిగాయి. ఈ ఎన్నికలు మధ్యాహ్నం నుండి సాయంత్రం 5 గంటల వరకు రసవత్తరంగా పోటాపోటీగా జరిగాయి. ప్రెస్ క్లబ్ సభ్యులు తమ ఓటు హక్కునువినియోగించుకున్నారు.ఈ కార్యక్రమంలో రామడుగు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సంకిటి తిరుపతిరెడ్డి ప్రధాన కార్యదర్శి పురాణం సంపత్ఏగ్రా మల్లేశం తోట కృష్ణ నముల్ల రమేష్ ఎండి రజాక్ సభ్యులుపాల్గొన్నారు.

# యువత ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

- 3200 మంది పైగా నిరుద్యోగ యువతి యువకులు హాజరు
- ఉద్యోగాలకు ఎంపిక అయన 1107 యువతకు నియామక పత్రాలు అందజేత
- జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్





**జగిత్యాల, డిసెంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల పట్టణంలోనివృత్తి నైపుణ్యం (స్కిల్ డెవలప్‌మెంట్) పెంచుకుని స్వయం ఉపాధివైపు యువతను తీసుకువెళ్లాలన్న లక్ష్యంతోనే జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిచమని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ అన్నారు. జగిత్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో THREDZ IT గ్రూమింగ్ ఎక్సలెన్స్ వారి సహకారం తో జిల్లా కేంద్రం లోని AR ఫంక్షన్ హాల్ నందు నిరుద్యోగ యువతకై నిర్వహించిన మెగా జాబ్‌మేళాను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. ఉదయం 11 గంటల నుండి ప్రారంభమైన ఈ మెగా జాబ్‌మేళాకు ముందుగా ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకున్న 3200 మంది యువత పెద్ద సంఖ్యలో ఈ మేళాకు తరలిరాగా 58 వివిధ కంపెనీలకు చెందిన హెచ్.ఆర్‌లు వచ్చిన యువతకు సంబంధించి విద్యార్హతలను బట్టి ఇంటర్వ్యూలు నిర్వహించిన అనంతరం తమ సంస్థల్లో పనిచేసేందుకు ఎంపిక చేసిన 1107 మందికి నియామక పత్రాలను అందించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ యువత తలుచుకుంటేసాధించాలేనిదంటూ ఇది లేదు అన్నారు.యువతీ యువకులు తల్లిదండ్రులపై ఆధారపడకుండా ఉద్యోగాలు చేసుకొని కుటుంబానికి అండగా నిలబడాలని సూచించారు. చదువు అనేది ఉద్యోగానికి, పేదరికం అడ్డురాదని పేర్కొన్నారు. అత్యున్నత స్థాయిలో ఉన్న ఎంతో మంది వ్యక్తులు పేదరికాన్ని జయించిన వారే అన్నారు. మనకు నచ్చిన వృత్తి నైపుణ్యం ఉన్నా రంగాల్లో ఉద్యోగాలు చేయడం చాలా ఉత్తమమని అన్నారు. జీతం ఎంత వస్తుంది అనే అంశం పైన డిసిషన్ ఉండకూడదని మనకు నచ్చినా,వృత్తి నైపుణ్యం ఉన్నా రంగాల్లో మాత్రమే ఎంపిక చేసుకోవాలని అన్నారు. జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత మిగతావన్నీ వాటంతట అవే మన దగ్గరకు వస్తాయని అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరికీ ఉద్యోగం చేయాలనే తాపత్రయం ఉంటుంది కానీ ఏ ఉద్యోగం చేయాలని ఎవరు నమ్మాలో తెలియక చాలామంది మోసపోతుంటారు అని ఎవరైనా డబ్బులకు గవర్నమెంట్ ఉద్యోగాలు ఇస్తామని చెప్పితే నమ్మవద్దని తెలిపారు. నిరుద్యోగ యువత గల్ఫ్ దేశాలకు వెళ్లాలి అనుకున్నప్పుడు సంబంధిత ఏజెంట్ ద్వారా ఆ యొక్క ఉద్యోగం గురించి చి పూర్తి సమాచారం తెలుసుకున్న తరువాతనే ఆ యొక్క ఏజెంటుకు డబ్బులు ఇవ్వాలని మరియు ఆ యొక్క ఏజెంటు ప్రభుత్వం నుండి ఆమోదం పొందిన వ్యక్తి అవునా కాదా అని తెలుసు కోవాలని అన్నారు. ఈ యొక్క జాబ్ మేళాను విజయవంతం చేయడంలో కృషి చేసిన డిఎస్పీలు ఆయా సర్కిల్ ఇన్స్పెక్టర్లు ఎస్సైను ఎస్పీ అభినందనలు తెలియజేశారుఈ యొక్క కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీమ్ రావు, డిఎస్పీ లు రఘుచందర్, సి.ఐ లు రాంనరసింహారెడ్డి, వేణుగోపాల్,రవి,కృష్ణారెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్,రామకృష్ణ, వేణు మరియు ఎస్. ఐలు, వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి...





**గోదావరిఖని:డిసెంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే శాస్త్రీయ అలోచనలను అలవర్చుకొని, ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకొవాలని కరీంనగర్ ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు కూర రఘోత్తంరెడ్డి అన్నారు. ఎన్.టి.పి.సి రామగుండం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మూడు రోజుల పాటు జరగనున్న పెద్దపల్లి జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక, ఇన్ స్పైర్ అవార్డ్స్ ప్రదర్శనలను ప్రారంభించారు. ఎంఎల్సీ మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు తమ వ్యక్తిగత అభివృద్ధికి వినియోగించుకోవాలని సూచించారు. ఇదే సమయంలో తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి సన్మార్గంలో నడిచేలా, సత్ప్రవర్తనతో మసలుకునేలా చూడాలన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా విద్యాశాఖాధికారి డి.మాధవి మాట్లాడుతూ, పిల్లలు ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనలలో పాల్గొనడం వల్ల నాయకత్వ లక్షణాలు అలవడడంతో పాటు స్నేహితులతో కలిసిమెలిసి ఉండడం నేర్చుకుంటారన్నారు. డి.ఎల్.బి.వి.పిలోని ఏడు ఉప అంశాల్లో 241, డి.ఎల్.ఇ.పి.సిలో 71 ఎగ్జిబిట్స్ పాల్గొంటున్నట్టు డి.ఇ.ఓ ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్ రావు వివిధ రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ వైజ్ఞానిక ప్రదర్శనలలో మన జిల్లా విద్యార్థులు గతంలో రాణించి సాధించిన అవార్డుల వివరాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ కొలిపాక సుజాత, రామగుండం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్.మోహన్, మండల విద్యాధికారులు టి.విమల, కె.ఏకాంబరం,స్వర్ణలత పలువురు ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, గైడ్ టీచర్స్, బాల శాస్త్రవేత్తలు, విద్యార్థులు ఉపాధ్యాయులు ఇందులో పాల్గొన్నారు. అంతకు ముందు ఎన్.టి.పి.సి పాఠశాల విద్యార్థి నిలు చేసిన స్వాగత నృత్యం అందరినీ ఆకట్టుకున్నది. మ్యాజిక్ రాజా యాంకరింగ్ అలరించింది.

# వరంగల్ జిల్లాలో కారు ప్రమాదం...



**నర్సంపేట్,డిసెంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా: నర్సంపేట మండలం మాధన్నపేటలో చెరువు కట్ట పై ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి చెరువులో పడి మునిగి పోయినది. ఈ కారులో ఇద్దరు ప్రయాణిస్తున్న సమాచారం కారు పాదుపుతప్పి పడిపోతున్న సమయంలో డోరు ఊడడంతో ప్రమాదం నుంచి తప్పించు కుని బయటపడ్డాడు. డ్రైవర్ కార్ లో ఉన్నట్టు అనుమాని స్తున్నారు.కారులో డ్రైవర్ తో పాటు మరో వ్యక్తి ఉండగా ఒకరు డోరు తీసుకుని బయట పడ్డట్టు సమాచారం..కారు బయటకు తీసేందుకు పోలీసుల గజ ఈతగాల్లతో వెతుకుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా విద్యాధికారి రాము



**జగిత్యాల టౌన్, డిసెంబర్ 11 (పీసీడబ్ల్యూన్యూస్):** జగిత్యాలజిల్లా గొల్లపల్లిమం. మల్లన్నపేట ZPHS ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా విద్యాధికారి రాముఈసందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో డీఈఓ మాట్లాడుతూ రాబోయే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులందరూ ఒక ప్రణాళిక రూపొందించుకొని బాగా కష్టపడి చదివి 10 జీపీఏ సాధించే విధంగా కష్టపడాలని కోరారు.,తదనంతరం పాఠశాలలో ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి ఉపాధ్యాయులు అందరూ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అలాగే డిసెంబర్ నెలాఖరు లోపు సిలబస్ కంప్లీట్ చేసి రివిజన్ స్టార్ట్ చేయాలని పలు సూచనలుచేశారు.ఈకార్యక్రమంలో వారి వెంట సెక్టోరల్ అధికారులు కొక్కుల రాజేష్, చిప్ప సత్యనారాయణ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గొల్లపల్లి మండల విద్యాధికారి జమున, ఉపాధ్యాయులు యాళ్ళ అమర్నాథ్ రెడ్డి, కరుణాకర్, సుధాకర్, రాజేశం,బాలచంద్రుడు, కుమారస్వామి, చంద్రశేఖర్, శరత్ చందర్, విజయ, స్రవంతి, రాజనర్సయ్య పాల్గొన్నారు. తదనంతరం నెట్ బాల్ పోటీల్లో జాతీయస్థాయికి అర్హత సాధించిన మల్లన్న పేట పాఠశాల 8వ తరగతి విద్యార్థిని జాహ్నవిని జిల్లావిద్యాధికారిఅభినందించారు. పాఠశాలకు మొదటిసారి విచ్చేసిన జిల్లా విద్యాధికారి రాము ఉపాధ్యాయులందరూ శాలువా కప్పి సన్మానం చేశారు.

# సమ్మె చేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులకు సంఘీభావం

- బీసీ సంక్షేమ సంఘం నాయకులు



**జగిత్యాల, టౌన్ డిసెంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులకు సంఘీభావం తెలియజేసిన జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం నాయకులు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యాశాఖ- సమగ్రశిక్షా ఉద్యోగులు అంకితభావంతో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులు, భావితరానికి బాటలు వేసేది విద్య అయినప్పటికీ అదే శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు కనీస ఉద్యోగ భద్రత లేకుండా నిజ జీవితంలో అనేకఒడిదుడుకులను ఎదుర్కొంటున్నారు.విద్యాశాఖలోని సమగ్రశిక్షా మన రాష్ట్రంలోని విద్యారంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. అంతేకాకుండా ఈ సమగ్ర శిక్షాలో క్రింది విధంగా రోస్టర్, మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్, వ్రాతపరీక్ష ద్వారా జిల్లా కలెక్టర్ చైర్మన్ ఉన్న కమిటీచే ఇంటర్వ్యూలలో కనబర్చిన ప్రతిభ ఆధారంగా ఎంపికై వివిధ స్థాయిలలో ఉంటారు. జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో, స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో, పాఠశాల స్థాయిలలో సుమారు 18 సంవత్సరాల నుండి దాదాపు 19600 మందికి పైగా ఉద్యోగులు పాఠశాల విద్య అభివృద్ధి కోసం తమ నైపుణ్యాలు కృషిని అందిస్తున్నారు. వారిలో చాలామంది ఆర్థికంగా వెనుకబడి ఉన్నారు.వారియొక్కస్థితిగతులను దృష్టిలో ఉంచుకొని అన్ని సమస్యలను పరిష్కరించాలని కోరారు. 1) సమగ్ర శిక్షా ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలి. అప్పటివరకు మినిమం పేస్కేల్ కల్పించాలి. 2) ప్రతి ఉద్యోగికి జీవిత భీమా 20 లక్షలు, ఆరోగ్య భీమా 10 లక్షల సౌకర్యం కల్పించాలి.3) %ూూూ% ఉద్యోగులకు పదవి విరమణ చేస్తున్న వారికి బెనిఫిట్స్ కింద 25 లక్షలు ఇవ్వాలి. 4) ప్రభుత్వ విద్యాశాఖ నియామకాలలో వెయిటింగ్ కల్పించాలి. పై డిమాండ్లతో విద్యాశాఖ సమగ్రశిక్షా ఉద్యోగులు నిరసనలు కొనసాగించిన క్రమంలో వరంగల్ జిల్లాలో తేది: 13-09-2023 న నేటి ముఖ్యమంత్రి వారి యొక్క ధర్నా పాయింట్ వద్దకు వచ్చి వారి నిరసనకు మద్దతిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సచివాలయానికి పిలిచి వారి డిమాండ్లను నెరవేర్చే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇంతవరకు ఎలాంటి హామీలు నెరవేర్చలేదు. కాబట్టి ఇప్పటికైనా ఈ ప్రభుత్వం కళ్లు తెరిచి వారి యొక్క డిమాండ్లను నెరవేర్చాలని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది), బీసీ సంక్షేమ సంఘం సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, బిసి నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లాలో విషాదం

- అప్పుల బాధతో పురుగుల మందు తాగిన కుటుంబం
- ముగ్గురు మృతి... మరొకరి పరిస్థితి విషమం

**మంచిర్యాల,డిసెంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** అప్పుల బాధతో ఓ కుటుంబం పురుగుల మందు తాగటంతో ముగ్గురు మృతి చెందగా.. మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన మంగళవారం జరగ్గా.. ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మంచిర్యాల జిల్లా తాండూరు మండలం కాసిపేటలో మంగళవారం చోటు చేసుకున్నది. మొండయ్య (55) అనే రైతు అప్పుల బాధతో భార్య శ్రీదేవి (50), కూతురు చైతన్య (22), కొడుకుతో కలిసి పురుగుల మందు తాగారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఆ తర్వాత వారిని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మొండయ్య, భార్య శ్రీదేవి, కూతురు చైతన్య ప్రాణాలు కోల్పోయారు. కొడుకు చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదం అలుముకున్నది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అప్పుల బాధ భరించలేక ఉసురు తీసుకోవడంతో పలువురు కన్నీటి పర్యంతయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా గీతా జయంతి వేడుకలు



**జగిత్యాల, డిసెంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని భారత్ సురక్ష సమితి కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఐదు గంటలకు. గీతా జయంతి సందర్భంగా భారత్ సురక్షా సమితి నాయకులు. శ్రీకృష్ణ భగవానుని చిత్రపటానికి పూలమాలలు వేసి నమస్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవద్గీత అంటే ఒక హిందూ ధర్మానికి కాకుండా ప్రపంచానికి ఒక దిక్సూచిలాంటిదని అన్నారు.ధర్మరక్షణ కోసం అర్జునునికి కర్తవ్య బోధ చేసిన శ్రీకృష్ణుడు ప్రపంచానికి గీత ను అందించారన్నారు. కేంద్ర ప్రభుత్వం పాఠ్యాంశాలలో భగవద్గీత పాఠ్యాంశాన్ని పెట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ రాజు, పుప్పాల సత్యనారాయన, అక్కినపెల్లి కాశీనాదం, వేముల పోచామల్లు, నారెందుల శ్రీనివాస్,బాశెట్టి దుబ్బరజం, లక్ష్మ రెడ్డి, బండారి మల్లికార్జున్, బోగ దేవన్న, గడసు భూమయ్య, కొత్తకొండ బలాన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిసిన టీఎన్జీవో కార్యవర్గం



**జగిత్యాల టౌన్, డిసెంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లాటీఎన్జీవో అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో టీఎన్జీవో నూతన కార్యవర్గం పట్టభద్రుల ఎమ్మెల్సీ శ్రీ తాటిపర్తి జీవన్ రెడ్డి పుష్పగుచ్ఛం అందంచి మర్యాదపూర్వకంగా కలవటం జరిగినది. ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఉద్యోగులకు సంబంధించిన సిపిఎస్ రద్దుచేసి పాత పింఛన్ విధానం అమలుపరచుట, పెండింగ్ డీఏలు మంజూరు పిఆర్సి అమలు వంటి అంశాలపై ఉద్యోగుల తరఫున ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించే విధంగా చూస్తానని అన్నారు. కోశాధికారి సాహెద్ బాబు, సహాధ్యక్షులుమహమూద్, సంయుక్త కార్యదర్శులు మమత, సుగుణాకర్,మధుకర్,హరిప్రసాద్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# పరామర్శ



**రామడుగు, డిసెంబర్ 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లాచొప్పదండి పట్టణ మున్సిపల్ 1వ వార్డు కౌన్సిలర్ కొట్టే అశోక్ కు కాలుకు గాయమై ఆపరేషన్ జరగగా వారిని పరామర్శించిన టీ.పి.జె. మ్. యు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఊట్కూరి మహిపాల్ రెడ్డి, జిల్లా మున్సిపల్ కౌన్సిల్ ఫోరం చైర్మన్ వడ్లూరి గంగరాజులు

# ఘనంగా గీత జయంతి వేడుకలు

**రామడుగు, డిసెంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం గోపాలరావు పేట గ్రామంలో శుభం ఫంక్షన్ హాల్ లో గీత జయంతి కార్యక్రమంలో భాగంగా గీత బోధకులు ఉమామహేశ్వర శర్మ గీత ప్రవచనంభగవద్గీత ఎలా ఆవిర్భవించింది మనిషి శ్రేయస్సు మునగడకు భగవద్గీత ఎలా ఉపయోగ పడు తుంది అన్న విషయాలపై పాఠశాల విద్యార్థులకుక్లుప్తంగా వివరించారు.సమాజంలో ఎలా ఉండాలి ఈనాటి పిల్లలే రేపటి పౌరులు ధర్మ రక్షకులు అని పిల్లలు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమాజం పట్ల ఏ విధంగా ఉండాలో క్లుప్తంగా వివరించారు. చక్కటి శ్లోకాలు చదివిన విద్యార్థులకు పారితోషికాలుఅందించారు.సుమారు 130 మంది చిన్నారులు గంటాపతంగా శ్లోకాలుచదివి వినిపించారు.ఈ కార్యక్రమంలో శ్రీ ప్రగతి అల్ఫోర్స్ అక్షర జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు నిత్య జన గణ మన కమిటీ నిర్వాహకులు ఎడవెల్లి మహిపాల్ రెడ్డి కొత్త సతీష్ గ్రామస్తులుయువకులు పాల్గొన్నారు.